ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
కామారెడ్డి
20
శనివారం 5 ఆగస్టు 2017





జిల్లాలో ఘనంగా
వరలక్ష్మీ వ్రతాలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- సకల సౌభాగ్యాలను అందించే వరలక్ష్మీ
- శ్రావణ మాసంలో మహిళలకు ముఖ్యమైన పండుగ
- అమ్మవారికి ఒడి బియ్యాన్ని సమర్పించిన మహిళలు

వివరాలు.. లోపలి పేజీల్లో..

కరువు ఛాయలు



కామారెడ్డి మండలంలో ఎండిపోతున్న పంటలు

సదాశివనగర్‌లో ఎండిపోతున్న పత్తి పంట

ఎండిపోతున్న మొక్కజొన్న పంట

వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో..

- జిల్లాలో వర్షాలు లేక ఎండుతున్న పంటలు
- పొలాల్లో నీరు లేక బీటలు వారుతున్న భూములు
- ఎండుతున్న వరి నారుమళ్లు
- వాడిపోతున్న మొక్కజొన్న, సోయా, పత్తి పంటలు
- జిల్లాలో నెలకొంటున్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- పది మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు
- గత 20 రోజులుగా జాడ లేని వర్షాలు
- జల్లులు తప్ప జిల్లాలో పెద్ద వర్షాలు కురువని పరిస్థితి
- ప్రాజెక్టుల్లోకి ఇన్‌ఫ్లో లేదు.. చెరువుల్లోకి, కుంటల్లో చేరని వర్షపు నీరు
- జిల్లాలో పడిపోతున్న భూగర్భ జలాలు

జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో కరువు ఛాయలు కమ్ముకున్నాయి. 20 రోజులుగా వర్షాల జాడ లేకపోవడంతో వేసిన పంటలు ఎండుముఖం పడుతున్నాయి. చిన్నపాటి జల్లులు తప్ప పెద్ద వర్షాలు కురువకపోవడంతో ప్రాజెక్టుల్లోకి ఇన్‌ఫ్లో లేదు. చెరువులు, కుంటల్లోకి నీరు చేరక భూగర్భ జలాలు పడిపోతున్నాయి. దీంతో జిల్లాలో వరినాట్ల కోసం దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్న మళ్లు, వరి నాట్లు ఎండి పోవడమే కాకుండా వర్షాధార పంటలైన మొక్కజొన్న, పత్తి, సోయా వాడిపోతున్నాయి. తొలకరి జల్లులు ముందస్తుగానే పలకరించినా.. కాలం కలిసివస్తోందనే ఆశతో రైతులు లక్షల ఎకరాల్లో జిల్లాలో పంటలు సాగు చేస్తున్నప్పటికీ కరువు ఛాయలు కమ్ముకోవడంతో రైతుల ఆశలన్నీ ఆవిరవుతున్నాయి.

- గ్యాస్‌పై సబ్సిడీని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం
- సబ్సిడీ సిలిండర్‌పై ప్రతీ నెల రూ.4 పెంపు
- సామాన్యుడికి భారం కానున్న వంట గ్యాస్ బండ
- జిల్లాలో వినియోగదారులపై సంవత్సరానికి రూ.1.10 కోట్ల భారం
- జిల్లాలో 1.90లక్షల గ్యాస్ వినియోగదారులు

పెరుగుతున్న నిత్యావసర సరుకులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరో షాక్ ఇచ్చింది. వంట గ్యాస్ సిలిండర్ ధర క్రమంగా పెంచుతూ సబ్సిడీని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. వచ్చే మార్చి నాటికి సబ్సిడీని తొలగించాలని నిర్ణయం తీసుకుంది. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలపై మోయలేని భారం పడనుంది.



గుది'బండ'..!

8

ఆత్మీయ అనుబంధాలకు ప్రతీక.. రక్షాబంధన్

- అన్నా చెల్లెల అనుబంధమే రాఖీ పండుగ
- జిల్లా అంతటా రాఖీ పండుగ సందడి
- దుకాణాల్లో వెలసిన రాఖీలు
- చైనా రాఖీలను బహిష్కరించాలని ప్రజల పిలుపు

8



మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అంత్యక్రియలు



20

- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- పాల్గొన్న మంత్రి పోచారం, ప్రభుత్వ విప్ గంప, శాసనమండలి ప్రతిపక్షనేత షబ్బీర్‌అలీ
- స్వాతంత్ర్య సమరయోధుడిగా, మొట్ట మొదటి ఎమ్మెల్యేగా, న్యాయవాదిగా జిల్లాకు ఎనలేని సేవలందించారు : మంత్రి పోచారం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

70శాతం ఉత్తీర్ణత సాధించాం

● నాగరాజు,ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా నోడల్ అధికారి



ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు ఎన్ని ఉన్నాయి?

నోడల్ అధికారి: జిల్లాలో మొత్తం 42కళాశాలలు ఉన్నాయి. 16ప్రభుత్వ కళాశాలలు, ఒక ఏయిడెడ్, 25 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎంతమంది ఉన్నారు?

నోడల్ అధికారి: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మొత్తం 8వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు కొనసాగుతున్నాయా? చివరి తేదీ ఎప్పటి వరకు?

నోడల్ అధికారి: ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో గత సంవత్సరం కంటే ఈసంవత్సరం 40శాతం అడ్మిషన్లు పెరిగాయి. ప్రిన్సిపాల్స్ ఆగస్టు 10వరకు అడ్మిషన్లు తీసుకోవాలి. విద్యార్థుల టీసీలు, విద్యార్థుల డాటాను ఇంటర్మీడియట్ బోర్డు అడ్మిషన్ లాగిన్‌లో ఫీడ్ చేయాలని ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించాం.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

నోడల్ అధికారి: అడ్మిషన్లు పెంచేందుకు మార్చ్‌కు ముందు ఒకసారి 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు 10వ తరగతి ఫలితాలు వచ్చిన తరువాత విద్యార్థుల ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కళాశాలల్లో మంచి సృజనాత్మకమైన బోధన ఉంటుందని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. కళాశాలలో చదివిన పాత విద్యార్థుల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాము.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో గత సంవత్సరం ఫలితాలు ఎలా ఉన్నాయి? ఉత్తీర్ణత శాతం ఎంత?

నోడల్ అధికారి: జిల్లాలో ప్రభుత్వ కళాశాలల్లో గత సంవత్సరం 70శాతం ఉత్తీర్ణత సాధించాము ఉత్తీర్ణతలో ప్రభుత్వ కళాశాలలు మంచి ఫలితాలను సాధిస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం ఎలాంటి వసతులు కల్పిస్తుంది?

నోడల్ అధికారి: తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్లతో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలను, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ, మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందించడంతో కళాశాలల్లో అడ్మిషన్లు, ఉత్తీర్ణత శాతం పెరిగింది.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ద్వారా నిర్వహించే ఆటలు ఎప్పటి నుంచి నిర్వహిస్తున్నారు?

నోడల్ అధికారి :ఈనెల 23నుంచి విద్యార్థులను ఎంపిక చేసేందుకు జిల్లాలోని ఆయా కళాశాలల్లో జిల్లా స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నాము. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక చేస్తాము.

-లింగంపేట

డి 'టెన్షన్' తో..

విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో టెన్షన్

లింగంపేట: ఇప్పటి వరకు ఉన్న నాన్ డిటెన్షన్ విధానాన్ని ఉత్తీర్ణత మార్కులతో సంబంధం లేకుండా పై తరగతులకు పంపే విధానాన్ని రద్దు చేస్తూ డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్న తరుణంలో అటు ఉపాధ్యాయులు ఇటు విద్యార్థులను టెన్షన్‌కు గురి చేయనుందని విద్యాభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో 5వ తరగతి ఉన్నతస్థాయి విద్యలో 8వ తరగతిలో డిటెన్షన్ పద్ధతి ప్రవేశపెడితే అందులో ఉత్తీర్ణులైతేనే పై తరగతులకు వెళ్లే వీలుంటుంది. కేంద్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని 2009 ఆగస్టు 4న రూపొందించింది. దీని ప్రకారం పేద, బడుగు వర్గాల అభివృద్ధిలో భాగంగా 6 నుంచి 14 సంవత్సరాలు గల విద్యార్థులందరికి విద్య తప్పనిసరి చేసి ఉచితంగా బోధించేందుకు నిర్ణయించింది. దీంతో ఏప్రిల్ 1, 2010 నుంచి విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చింది.



అందరికీ విద్య....

సమాజంలోని ప్రతీ ఒక్కరు చదువుకోవాలని వర్గ, లింగ బేధం లేకుండా విద్యాభివృద్ధి సాధించేందుకు విద్యా హక్కు చట్టం రూపొందించి కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి కిలో మీటర్ పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసింది. అందుకు అనువుగా పాఠశాల భవనాలు ఉపాధ్యాయ నియామకాలతో పాటు మౌలిక సౌకర్యాలు కల్పించింది. ప్రపంచ వ్యాప్తంగా 135 దేశాలు సంపూర్ణ అక్షరాస్యత సాధించాలన్న నినాదంలో భాగంగా మన దేశం భాగస్వామిగా ఉంటూ విద్యాహక్కు చట్టం అమలు చేస్తూ కీలకంగానిలిచింది. విద్యా హక్కు చట్టం ప్రకారం ఎలాంటి డిటెన్షన్ పద్ధతి లేకుండా హైస్కూల్ స్థాయి వరకు విద్యను ప్రోత్సాహించడంతో గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత శాతం ఇటీవల కాలంలో మెరుగైంది.

డిటెన్షన్‌తో విద్యకు దూరం.....

ఇటీవల కేంద్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాల పెంపులో భాగంగా డిటెన్షన్ పద్ధతిని ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు భావిస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధన విధిస్తే విద్యార్థుల్లో ఆసక్తి తగ్గి పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయి ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయంగా మారనుందని ఉపాధ్యాయ వర్గాలు భావిస్తున్నాయి. డిటెన్షన్ పద్ధతి ప్రస్తుతం లేకపోవడంతో విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా పదవ తరగతి పూర్తి చేస్తున్నారు.

డిటెన్షన్‌తో డ్రాప్ అవుట్ పెరుగుతుంది..



డిటెన్షన్ విధానం తిరిగి ప్రవేశపెట్టినట్లయితే విద్యార్థుల్లో చదువుకోవాలన్న ఉత్సాహం పెరుగుతుంది. 5, 8 తరగతుల్లో మాత్రమే డటెన్షన్ విధానం ఉండడంతో ఫేయిల్ అయిన విద్యార్థులు డ్రాప్ అవుట్‌గా మారే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది మంచి కంటే చెడు ఎక్కువ ప్రభావితం చేస్తోంది.

- రవీందర్‌శర్మ,పీఆర్టీయూ మండల అధ్యక్షుడు

'గొర్రెల పంపిణీలో అవకతవకలు నివారించేందుకే

జిల్లా విజిలెన్స్ కమిటీ ఏర్పాటు'

కామారెడ్డి: జిల్లాలో గొర్రెల యూనిట్లు 1433 లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని జిల్లాపశుసంవర్ధక శాఖ అధికారి రమేశ్‌కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నియమించిన జిల్లా కమిటీ ద్వారా ఇతర రాష్ట్రాలకు లబ్ధిదారులను పంపించి వారికి నచ్చిన గొర్రెల యూనిట్లు కొనుగోలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లను పరిశీలించేందుకు గత నెల 31న జిల్లా విజిలెన్స్ కమిటీని జిల్లాస్థాయి అధికారులతో కలెక్టర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో పంపిణీ చేసిన గొర్రెలన్నింటిని లబ్ధిదారులవారిగా పరిశీలించి రిపోర్టు అందజేయాలని కలెక్టర్ అదేశించినట్లు తెలిపారు. అంతే కాకుండా మండలాల వారిగా అస్సెట్ వెరిఫికేషన్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. మండల తహసీల్దార్ మండలాభివృద్ధి కమిటీ ఆధికారులతో కమీటీలను ఏర్పాటు చేసి లబ్ధిదారులవారిగా గ్రామాల్లో పర్యటించి ప్రోఫార్మ ప్రకారం ఆగస్టు 15లోగా రిపోర్టు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారని ఆయన తెలిపారు. జిల్లా విజిలెన్స్ కమిటీలో జిల్లా అడిట్ అధికారి, జిల్లా పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, జిల్లా యువజన క్రీడల అధికారితో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల అస్సెట్ వెరి ఫికేషన్ కమిటీలో బాన్సువాడ మండలానికి మద్నూర్ తహసీల్దార్, ఎంపీడీవోలు, మద్నూర్ మండలానికి బాన్సువాడ తహసీల్దార్, ఎంపీడీవోలు, భిక్కనూరు మండలానికి రామారెడ్డి తహసీల్దార్, సదాశివనగర్ ఎంపీడీవోలు, రామారెడ్డి మండలానికి భిక్కనూరు తహసీల్దార్, ఎంపీడీవోలు ఇంతే కాకుండా 2017జూలై 1న రెవెన్యూపోలీసు, ట్రాన్స్‌పోర్టు, పశుసంవర్ధకశాఖ అధికారులతో మద్నూర్ మండలం సలాబత్‌పూర్ వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేశామన్నారు. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు గొర్రెల రవాణ నివారించుటకు తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గొర్రెల పంపిణీ విషయంలో అన్ని జాగ్రత్తలు పాటించడం జరిగిందన్నారు. ఎవరైన గొర్రెలు తీసుకున్న లబ్ధిదారులు అమ్మినట్లు నిరుపణ జరిగితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపినట్లు ఆయన తెలిపారు.



రమేష్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి,

గ్రహణం రోజు

ఘన పదార్థాలు స్వీకరించొద్దు

ఆధ్యాత్మికం

-ఆంజనేయశర్మ

ఈనెల 7న రాత్రి 10.52నుంచి 12.49 వరకు చంద్రగ్రహం ఉన్న కారణంగా గ్రహణం రోజున ఘనపదార్థలను స్వీకరించవద్దు, గ్రహణం నుంచి ఉపశమనం పొందడానికి జపం, తపస్సుల ద్వారా ఉపశమనం లభిస్తుంది. గ్రహణాన్ని శ్రావణ నక్షత్రం, మకరరాశులకు చెందన వారు చూడకూడదు, మేష, సింహ, వృశ్చిక, మీన రాశుల వారికి శభప్రదంగా ఉంటుంది. మిగిలిన రాశుల వారికి మిశ్రమఫలితాలు ఉంటాయి. చంద్రగ్రహణం రోజుననే రాఖీ పౌర్ణమి ఉన్నందున యజ్ఞోపవేతం చేసుకునేవారు రాఖీపౌర్ణమి రోజున కాకుండా సెప్టంబర్ 6న బాద్రపద శుద్ధ పౌర్ణమి రోజున యజ్ఞోపవేతం చేసుకోవాలి.

-లింగంపేట

కాంట్రాక్ట్ లెక్చరర్లకు 12నెలల వేతనంతో పాటు భద్రత కల్పించాలి

●సంతోష్, కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు



గత 17సంవత్సరాలుగా కాంట్రాక్ట్ లెక్చరర్లు ఇబ్బందులను ఎదుర్కోంటున్నాం. ప్రభుత్వ కళాశాలలే మా ఊపిరిగా పనిచేస్తున్న మాకు ప్రభుత్వం రెగ్యూలరైజేషన్ చేసే సమయంలో కేసులు అడ్డురావడంతో నిలిచిన రెగ్యూలరైజేషన్‌ను ముఖ్యమంత్రిగారు ప్రత్యేక జీవో ద్వారా ఉద్యోగ భధ్రత, 12నెలల వేతనాన్ని అందించి ఆదుకోవాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను పంజాబ్ రాష్ట్రంలో రెగ్యూలర్ చేసినట్లు ఇక్కడి ప్రభుత్వం ప్రత్యేక చట్టం ద్వారా కాట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలి. -లింగంపేట

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తప్పని తిప్పలు

● గదుల్లేక ఆరుబయట వంటలు

మద్నూర్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో నిర్వాహకులు నిత్యం ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. వంట నిర్వాహణకు సరిపడా మౌలిక వసతులు లేవు. కట్టెల పొయ్యి నుంచి వచ్చే పొగ విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఇబ్బందులు పెడుతుంది. మండలంలో 58 ప్రభుత్వ పాఠశాలతో పాటు నాలుగు వసతి గృహాలు ఆదర్శ, కస్తుర్బా, గురుకుల పాఠశాలలున్నాయి. వీటిలో సగానికి పైగా వంట నిర్వాహకులు మధ్యాహ్న భోజనాన్ని ఆరు బయటనే వండుతున్నారు. తరగతి గదుల పక్కన కట్టెలతో వంటలు చేస్తుండటంతో వెలువడుతున్న పొగతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. ఏ చిన్నపాటి వర్షం కురిసినా మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.గత ప్రభుత్వ హాయాంలో ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో 75 గజాల విస్తీర్ణంలో వంట నిర్మించినప్పటికి ఆ వంట గది ఇరుకుగా ఉండడంతో దాంట్లో వంట సరుకులు మాత్రమే పెట్టుకోవడానికి సరిపోతుంది. అలా ఉన్న చోట్లా ఆరుబయట వంట చేయాల్సి ఉండగా మరికొన్ని చోట్ల వంట గదులు లేక పోవడం, ఉన్నవి శిథిలావస్తకు చేరుకోవడంతో ఆరుబయటే మధ్యాహ్న భోజనాన్ని వండాల్సి వస్తుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.ప్రభుత్వ మోడల్ పాఠశాలకు కోట్లాది రూ.తో నిర్మించినా అందులో వంట గది లేక భోజన ఎజెన్సీవారు ఆరు బయట పాఠశాలలో తరగతి గదుల పక్కనే వంట చేరుకుతో మధ్యాహ్న భోజనం వండాల్సి వస్తుంది.జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఆయా పాఠశాలల్లో వంట గదులను నిర్మించాలని, గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.



మేనూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆరుబయట కట్టెలపై వంట చేస్తున్న దృశ్యం

ఇక నుంచి బ్యాంకు ద్వారానే ఉపాధి కూలి

● డీఆర్డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి



ర్యాగట్లపల్లిలో ఉపాధి కూలీతో మాట్లాడుతున్న చంద్రమోహన్‌రెడ్డి

భిక్కనూరు: ఉపాధి కూలీలు తప్పని సరిగా బ్యాంకు ఖాతాను కలిగి ఉండాలని ఇక నుండి కూలీలకు కూలీ డబ్బులు బ్యాంకు ద్వారానే చెల్లించడం జరుగుతుందని డీఆర్డీవో చంద్రమోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ర్యాగట్ల పల్లి గ్రామంలో ఉపాధి కూలీల బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డు సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బ్యాంకు ఖాతాను తప్పని సరిగా కలిగి ఉండాలని సూచించారు. కూలీలు తమ బ్యాంకు ఖాతా జిరాక్స్, అధార్ కార్డు జిరాక్స్‌ను ఈజీఎస్ సిబ్బందికి తప్పకుండా అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సత్యనారాయణ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు వద్ద రోడ్డు ప్రమాదం

● విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న కానిస్టేబుల్ దుర్మరణం

● సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ



సంఘటన స్థలంలో వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ ప్రసన్నరాణి

భిక్కనూరు: విధులకు హాజరయ్యేందుకు బైక్ పై వెళ్తుండగా కారు ఢీకొనడంతో కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని భిక్కనూరు రైల్వే స్టేషన్ గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారి పై శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వేళ్తే భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన దాత్రిక లింగం (40) రామారెడ్డి పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.శుక్రవారం సాయంత్రం విధులకు హాజరయ్యేందుకు తన బైక్ (నెం.టీఎస్15ఈడీ9538)పై రామారెడ్డికి వెళ్తుండగా మండలంలోని రైల్వే స్టేషన్ గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారి పై హైదరాబాద్ నుంచి కామారెడ్డి వైపు వస్తున్న కారు వెనుక నుంచి బైక్‌ను ఢీ కొట్టడంతో కానిస్టేబుల్ లింగం ఎగిరి పడి తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న సీఐ కోటేశ్వర్‌రావు, ఎస్సై రాంబాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం కామారెడ్డి డీఎస్పీ ప్రసన్నరాణి, ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్‌కు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి డీఎస్పీ, ఎస్‌హెచ్‌వో చేరుకొని పరిశీలించి ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో బైక్‌ను ఢీకొన్న కారు సైతం అదుపు తప్పి బోల్తాపడింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు సీఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

విత్తన క్షేత్రంలో రాశీ వనం ఏర్పాట్ల పూర్తి

నాగిరెడ్డిపేట: మండలంలోని మాల్తుమ్మెద ప్రభుత్వ విత్తన క్షేత్రంలో రాశీ వనం కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. విత్తన క్షేత్రంలో ఒక ఎకరం స్థలంలో రాశీ వనం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించడంతో స్థానిక విత్తన క్షేత్రం ఏడీఏ వీరాస్వామి, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, ఎంపీడీవో రమేష్‌నాయుడు, తహసీల్దార్ మంత్రూనాయక్‌లు కలిసి ఒక ఎకర స్థలాన్ని రాశీ వనానికి కేటాయించారు. రాశీ వనం ఏర్పాటు కోసం భూమి చదును చేసే పనులు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి రాశీ వనంకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్డును సైతం ఏర్పాటు చేశారు. ఒక ఎకరం స్థలంలో ఏర్పాటు చేసే రాశీ వనం చుట్టూ వివిధ రకాల కొబ్బరి మొక్కలు నాటేందుకు శుక్రవారం నాడు గుంతలు తవ్వించారు. రాశీ వనం ఏర్పాటు పనులను ఉపాధిహామీ కూలీలద్వారా అధికారులు పనులు జరుపుతున్నారు. శనివారం జిల్లా వ్యవసాయా శాఖ అధికారులు, ఉద్యానవనశాఖ అధికారులు రాశీవనం క్షేత్రం ఏర్పాటు కోసం విచ్చేయనున్నందున ఏర్పాట్ల పనులను ఎంపీడీవో రమేష్‌నాయకుడు దగ్గరుండి పర్యావేక్షిస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

సదాశివనగర్ రూరల్: మండలంలోని యాచారం తండాకు చెందిన కాట్రూప్ స్వరూప(28) చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం యాచారం తండాకు చెందిన కాట్రూఫ్ స్వరూప గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతూ బుధవారం ఉదయం 7 గంటలకు ఇంట్లో పురుగుల మందు సేవించిందన్నారు. ఉటాఉటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా తెల్లవారు జామున మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారన్నారు. స్వరూప భర్త రవి, స్వరూప తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు. స్వరూపకు పవిత్ర, భానుప్రసాద్, బిట్టు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.


బెల్టుషాపుపై దాడి.. మద్యం సీసాలు స్వాధీనం

మాచారెడ్డి: మండలంలోని ఫరీద్‌పేట్ గ్రామంలో ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం రాత్రి ఓ బెల్టుషాపుపై దాడి చేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామంలో మద్యం దుకాణం నిర్వహిస్తున్నాడన్నా సమాచారం మేరకు లింగంపేట్ దుర్గయ్యపై దాడి చేయగా 16 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. బెల్టుషాపు నిర్వహించే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు'

రాజంపేట: మండల కేంద్రంలో స్థానిక ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఎస్సై రవిగౌడ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీ చేపట్టారు.తనిఖిల్లో రూ.1000 జరిమానా విధించినట్లు 110 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామని తెలిపారు. త్రిపుల్ రైడింగ్ చేస్తే వాహన లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

ప్రాజెక్టుల సమాచారం



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.40	90.31	9.582	0	500
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య

బిచ్కుంద : తాగుడుకు బానిసై, ఆర్థిక ఇబ్బందులో మండల కేంద్రానికి చెందిన అవార అశోక్(35)అనే వ్యక్తి పాలగుండంలో దూకి ఆత్మహత్య చేసుకన్నట్లు ఎస్ఐ నాగరాజు అన్నారు. శుక్రవారం రోజున పాలగుండం వద్ద ఆత్మహత్యకు పాలుపడిన అశోక్ చెప్పును చూసిన వ్యక్తులు పోలీసులకు సమాచారం అందివ్వగా ఎస్సై నాగరాజు అక్కడికి చేరుకుని పాలగుండం బావిలో కాందార్‌లతో వెతికించారు. నీటి లోపల గల శవాన్ని బయటకు తీయగా ఆవరా అశోక్‌గా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఆత్మహత్యకు పాలుపడిన మృతుడికి ఒక పాప, ఒక బాబు, భార్య ఉషారాణి ఉన్నట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.29,800
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.29,400
వెండి	10 గ్రాములకు	రూ. 415

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా70 ఎంఎం	నిన్నుకోరి
ప్రియా 35 ఎంఎం	ఫిదా
శాంతి	బాహుబలి 2
దర్శన్	గౌతమ్‌నంద

'బీడీ కార్మికులందరికీ షరతులు లేకుండా జీవన భృతి అందజేయాలి'

భిక్కనూరు: బీడీ కార్మికులందరి ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతిని అందజేయాలని తెలంగాణ నూతన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శివంది సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం భిక్కనూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట అర గంట పాటు బీడీ కార్మికులతో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివంది సత్యం మాట్లాడుతూ 2014 ఫిబ్రవరిలోపు పీఎఫ్ నంబరు కలిగి ఉన్న వారికే జీవన భృతి ఇవ్వాలన్న నిబంధనలను తొలగించాలన్నారు. భర్త ప్రభుత్వ ఉద్యోగి అయిన బీడీ కార్మికురాలు అయిన భార్యకు జీవన భృతి అందజేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుధాకర్‌రెడ్డికి బీడీ కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు.

ఇంటర్వ్యూ

మండలంలో 12,954 ఆహారభద్రత కార్డులు



సుధాకర్‌రెడ్డి తహసీల్దార్, భిక్కనూరు

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని రేషన్ షాపులు ఉన్నాయి?

తహసీల్దార్: మండలంలో 43 రేషన్ దుకాణాలు ఉన్నాయి. అందులో 13 ఇన్‌చార్జీలతో కొనసాగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలో 43 రేషన్ దుకాణాలకు గాను ఎన్ని ఆహారభద్రత కార్డులు ఉన్నాయి?

తహసీల్దార్: మండలంలో 43 రేషన్ దుకాణాలలో 12,954ఆహారభద్రత కార్డులు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో రైతు సర్వే పూర్తయింది? ప్రస్తుతం ఏఏ గ్రామాల్లో కొనసాగుతుంది?

తహసీల్దార్: మండలంలోని లక్ష్మీదేవుని పల్లి, గుర్జకుంట, రామేశ్వర్‌పల్లి, మల్లుపల్లి గ్రామాల్లో రైతు సర్వే పూర్తయింది. ప్రస్తుతం అంతంపల్లి, తిప్పాపూర్, ర్యాగట్ల పల్లి, గ్రామాల్లో సర్వే కొనసాగుతుంది.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎంత మంది వీఆర్వోలు ఉన్నారు?

తహసీల్దార్: మండలంలో 14 మంది వీఆర్వోలకు గాను 9 మంది వీఆర్వోలు మాత్రమే ఉన్నారు.

ఆంధ్రజ్యోతి:తహసీల్దార్ కార్యాలయంలో పూర్తిస్థాయి సిబ్బంది ఉన్నారా?

తహసీల్దార్: తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్, ఏఎస్వో, సీనియర్ అసిస్టెంట్, సర్వేయార్, ఏఆర్ఐ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం తనతో పాటు ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు.

\- భిక్కనూరు

హలో.. హలో..

భిక్కనూరు మండల ప్రజాప్రతినిధుల ఫోన్ నెంబర్లు

తొగరి సుదర్శన్, ఎంపీపీ:
-9866299429
నంద రమేష్, జడ్పీటీసీ:
-9440743416
రాజయ్య, వైస్ ఎంపీపీ:
-9908927428
బాపురెడ్డి, భిక్కనూరు ఎంపీటీసీ-1:
-9441177102
అందె ప్రేమలత, ఎంపీటీసీ-2:
-9441316190
బోయిని మాధవి, ఎంపీటీసీ-3:
-9989223483

జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో సమస్యల తిష్ట

● ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థినులు



పాఠశాల ఆవరణలో పందులు సంచరిస్తున్న దృశ్యం



మూత్రశాల పైకప్పు నుంచి కారుతున్న నీరు



పాఠశాలకు ప్రహరీ లేని దృశ్యం

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఇటీవల ప్రారంభించిన జ్యోతిభా పూలే బాలికల గురుకుల పాఠశాలలో సమస్యలు తాండవం చేస్తున్నాయి. పాఠశాలలో ఇప్పటికే 190మంది విద్యార్థినులు ఉన్నారు. ముఖ్యంగా పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రహరీ లేకపోవడంతో పాఠశాల ఆవరణలోకి పశువులు,పందులు వస్తున్నాయి.విద్యార్థులకు సరిపడా పాఠశాలలో గదులు లేవు.పాఠశాలలోని మూత్రశాలలు చిన్న వానకే చిత్తడిగా మారుతుంది. వర్షం పడినా, ట్యాంకులో నీరు నిండినా పైకప్పు నుంచి నీరు కారుతున్నాయి. ఇన్ని సమస్యలతో పాఠశాల విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జిల్లా అధికారులు స్పందించి పాఠశాలలో ముఖ్యంగా ప్రహరీ నిర్మించాలని,వీటితో పాటు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థినులు కోరుతున్నారు.

అధికారులకు సమస్యలను విన్నవించా..

● సత్యనాథ్, పాఠశాల ప్రిన్సిపాల్

పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగింది. వెంటనే సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయడం జరుగుతుంది. పాఠశాలలో కొన్ని రోజుల్లోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నా.

జిల్లాలో ఘనంగా శ్రావణ వరలక్ష్మీ వ్రతాలు



భిక్కనూరులో పూజలు నిర్వహిస్తున్న దంపతులు

కామారెడ్డి రూరల్ : జిల్లాలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని వరలక్ష్మీ వ్రతాలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. శ్రావణ మాసంలో అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారమే వరలక్ష్మీ వ్రతాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మహిళలు పేర్కొన్నారు. కాగా కామారెడ్డి మండలం ఇల్చిపూర్ సరస్వతీ మహాక్షేత్రంలో వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలో ఒకే ఒక సరస్వతీ మహాక్షేత్రం ఇక్కడ ఉండడంతో మహిళలు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకుని వ్రతాలతో పాటు సామూహిక కుంకుమార్చనలు, అమ్మవారికి ఒడిబియ్యం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ పూజలు, అర్చనలు నిర్వహించారు.

సిద్ధరామేశ్వరాలయంలో..

భిక్కనూరు: మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయంలో శ్రావణమాస శుక్రవారం సందర్భంగా స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని మాత భూవనేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చండీ, పాశుపత రుద్రయాగం..

కామారెడ్డి: కామారెడ్డి వీక్లీ మార్కెట్‌లోని రాజరాజేశ్వర ఆలయంలో ముత్యంపేట కేదరనాథ స్వామి ఆధ్వర్యంలో చండీ యాగం, పాశుపత రుద్రాయాగం శుక్రవారం ప్రారంభించారు. పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున గణపతి పూజ, గోపూజ, పుణ్యావచనం, అగ్ని ప్రతిష్ట, లక్ష్మీగణపతి ఆహానం, సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం రుద్రాభిషేకం, పాశుపాత రుద్రాయాగం, చండీ యాగం, బోనాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఆధ్యక్షుడు మామిండ్ల రమేష్, గాండ్ల వెంకట్‌రాజు, గంభీరావుపేట గంగాధర్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

'భూ వివాదాలు తలెత్తకుండా రికార్డులను రూపొందిస్తాం'

సదాశివనగర్ రూరల్: భవిష్యత్తులో రెవెన్యూ భూ తగాదాలు తలెత్తకుండా రెవెన్యూ సర్వే నిర్వహించి రికార్డులను సిద్ధం చేస్తామని తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. మండలంలోని పద్మాజివాడి, వజ్జెపల్లి, ధర్మారావుపేట్ గ్రామాల్లో కొనసాగుతున్న రెవెన్యూ సర్వేను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పహాని, ప్రస్తుతం నిర్వహించిన పహానిని పరిగణలోకి తీసుకోని రైతుల వద్ద ఉన్న పాసు పుస్తకాల్లో ఉన్నటువంటి సర్వే నంబర్లను, క్రమ సంఖ్యలను సరిచూసి వివాదంలో ఉన్న సర్వే నెంబర్లను సవరించి కొత్త రికార్డులను తయారు చేసి ఆన్‌లైన్ పహానిలలో పొందుపరుస్తామన్నారు. రైతులకు రాబోయే రోజుల్లో ఆన్‌లైన్ పాసు పుస్తకాలు అందిస్తామన్నారు.

ఆర్టీసీ డిపో కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ధర్నా

కామారెడ్డిటౌన్: విద్యార్థులకు ఉదయం విద్యా సంస్థలకు వెళ్లె సమయానికి ఆర్టీసీ బస్సులను ఆపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కామారెడ్డి ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భానుప్రసాద్ మాట్లాడుతూ నిజామాబాద్ నుంచి కామారెడ్డి వైపు బస్సులు ఉదయం కల్వరాల్, పద్మాజివాడి, ఎక్స్‌రోడ్ స్టేజ్‌ల వద్ద ఆపడం లేదని దీంతో విద్యార్థులు విద్యాసంస్థలకు సమయానికి వెళ్లడం లేదని తెలిపారు. ఈ విషయంపై కండక్టర్, డ్రైవర్‌లను అడిగినా సమాధానం ఇవ్వడం లేదన్నారు. ఇప్పడికైనా డిపో అధికారులు స్పందించి ఈ స్టేజీల వద్ద ఉదయం బస్సులు ఆపాలే చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భరత్, సంతోష్, బీమ్‌కుమార్, భవిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ..

రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం తక్షణమే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆరుణ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఈ యేడాది నుంచి అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం కళాశాలలు మొదలై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు స్పందన లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలు, నాయకులు గణేష్, రవి, సురేష్, అరవింద్, భాను, సునిత, ప్రవళిక, అనుషా, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

నేడు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

కామారెడ్డి: సీపీఎస్ నూతన పెన్షన్ విధానానికి నిరసనగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆద్యక్షుడు కొంగల వెంకటి తెలిపారు. జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'వంట గ్యాస్‌పై రాయితీని కొనసాగించాలి'

దోమకొండ: కేంద్ర ప్రభుత్వం గతంలో లాగే వంట గ్యాస్ రాయితీని కొనసాగించాలని దోమకొండ శివసాయి మండల వినియోగదారుల సంఘం అధ్యక్షుడు బండారి శంకర్ అన్నారు.శుక్రవారం దోమకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంట గ్యాస్ పై రాయితీని ఎత్తివేయాలనే నిర్ణయాన్ని తీసుకోవటం సరికాదన్నారు. కార్యక్రమంలో బాలయ్య, శ్రీనివాస్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

మెంగారం చెరువులో 40వేల చేప పిల్లలను వదిలిన ముదిరాజ్‌లు

లింగంపేట : మండలంలోని మెంగారం చెరువులో శుక్రవారం ముదిరాజ్‌లు 40వేల చేపపిల్లలను చెరువులో వదిలారు. గత కొంత కాలంగా చెరువును బోయవారికి లీజుకు ఇచ్చిన ముదిరాజ్‌లు లీజ్ గడువుముగియడంతో ఇక ముందు చెరువులోని చేపలు ముదిరాజ్‌లకు చెందుతాయని చెరువులో చేపలను వారి సొంత డబ్బులతో వదిలినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మక్కుల బాబు, సంఘం మండల అధ్యక్షుడు సాయికుమార్, అశోక్, పర్వయ్య, మాకం రాములు, అన్నం సాయిలు, అంజయ్య, కిషన్, కిష్టయ్య, కుంట సాయిలులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్‌లు ఉన్నారు.

పెచ్చులూడి పడుతున్నా.. పట్టించుకునే వారే లేరు

● ఎస్టీవో కార్యాలయ పైకప్పు శిథిలం ● భయందోళన వ్యక్తం చేస్తున్న కార్యాలయ సిబ్బంది ● ప్రతిపాదనలకే పరిమితమైన నూతన భవన నిర్మాణం

ఎల్లారెడ్డి టౌన్ : డివిజన్ కేంద్రంలోని సబ్ ట్రెజరి కార్యాలయం(ఎస్‌టీవో) ఆవరణలోని పైకప్పు పెచ్చులూడి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో కార్యాలయ సిబ్బంది తమపై ఎప్పుడు పెచ్చులూడి పడుతాయోనన్న తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కార్యాలయం ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట, గాంధారి మండలాల ఉద్యోగులకు వారి జీతభత్యాల సేవలను ప్రస్తుతం ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో పని అందిస్తోంది. నిజాం కాలంలో నిర్మించిన ఈ భవనంలోని కార్యాలయం కొంత వర్షపు లీకేజీలు అవుతున్నప్పటికి కార్యాలయ ఆవరణలోని పెంకులతోన్న పైకప్పు మాత్రం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. అయితే ఎలాంటి మరమ్మత్తులు లేకుండానే నెట్టుకురావడంతో ప్రస్తుతం కార్యాలయ ఆవరణలోని పైకప్పు పెంకులన్నీ ఊడిపోతూ కింద పడిపోతున్నాయి. దీంతో ఈ కార్యాలయ సిబ్బంది బిక్కుబిక్కుమంటూ తమ పనులను కొనసాగిస్తున్నారు. ఇక ఈ కార్యాలయానికి వివిధ శాఖలకు చెందిన స్థానిక ఉద్యోగస్తులు, కార్యాలయ పరిధిలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఉద్యోగస్తులు ఇదే ఆవరణలో నుంచే రావాల్సిఉండటంతో తమపై పెంకులు పడతాయనే భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఇక కార్యాలయం నుంచి పెచ్చులు ఇప్పటి వరకు చాలానే ఊడి పడినప్పటికి ఎవరికి ఏ ప్రమాదం జరగలేదు. దీనికి తోడు కోతుల బెడద ఎక్కువ కావడం కార్యాలయంపైకి వచ్చినప్పుడు కోతుల హంగామాకు పెంకులు మరింతగా జారిపడుతున్నాయి. పైకప్పు పెంకులు జారిపడి ఎవరికి ఏ ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని కార్యాలయ ఆవరణకు మరమ్మత్తులైనా చేపట్టాలని కార్యాలయానికి నిత్యం వచ్చి వెళ్ళండే ఉద్యోగస్తులు,కార్యాలయ సిబ్బంది కోరుతున్నారు. కార్యాలయం చిన్నదిగా ఉండటం పెన్షనర్లు, నెల నెల జీతాల పనుల కోసం ఎల్లారెడ్డి,లింగంపేట్,నాగిరెడ్డిపేట, గాంధారి, నిజాంసాగర్ తదితర ప్రాంతాల నుంచి ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో వస్తుండం, కార్యాలయంలో అనువైన విశాలమైన స్థలం కూడా లేకపోవడంతో తమ పనులకు ఇబ్బందిగా మారిందని అధికారులు, సిబ్బంది అంటున్నారు. నూతన కార్యాలయ భవనం కోసం తమ ఉన్నతాధికారులకు నివేదికలు పంపివ్వగా, కార్యాలయం కోసం ప్రభుత్వ స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని సూచించినట్లు సబ్ ట్రెజరీ అధికారి తెలిపారు.స్థానిక రెవెన్యూ అధికారులను సంప్రదించగా పట్టణ శివారులోని 1406 సర్వే నెంబర్‌లో స్థలం కార్యాలయం కోసం ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిపారని అన్నారు.



ఎల్లారెడ్డిలోని ఎస్టీవో కార్యాలయం దుస్థితి ఇదీ..

ఇంటర్వ్యూ

పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి


దివ్య, వైద్యురాలు మత్తమాల పీహెచ్‌సీ

ఆంధ్రజ్యోతి :నులి పురుగుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

వైద్యురాలు : నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు అందించేందుకు వైద్యశాఖ తరుపున పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : నులిపురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి ?

వైద్యురాలు : 19 ఏళ్లలోపు వారికి ఈ నూలిపురుగులు వ్యాప్తి చెందే అవకాశాలున్నాయి. పిల్లల కడుపులో ఇవి వృద్ది చెంది మానసిక, శారీరక ఎదుగుదలను తగ్గిస్తాయి.అన్నం తినేముందు చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం, చేతిగోళ్లు పెంచడం, మలవిసర్జన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం వల్ల వ్యాప్తి చెందుతాయి.

ఆంధ్రజ్యోతి : పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలున్నాయి ?

వైద్యురాలు : పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయడం వల్ల వారి రక్తహీనతను నియంత్రించడంతో పాటు, పోషకాహారతను, రోగనిరోదకతను పెంచుతుంది. జీవణభృతికి దోహదపడుతుంది.

ఆంధ్రజ్యోతి : ఆల్బెండజోల్ మాత్రలను ఎప్పుడు పంపిణీ చేస్తున్నారు?

వైద్యురాలు : ఆల్బెండజోల్ మాత్రలను ఈ నెల 10 వ తేదీ నుంచి పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు పూర్తి చేశాం. ఈ మాత్రలను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు వేయనున్నాం.

ఆంధ్రజ్యోతి : మండలంలో ఎంతమంది పిల్లలకి మాత్రలు వేయనున్నారు?

వైద్యురాలు : మండలంలో సుమారుగా 8వేల మంది 19ఏళ్లవారందరికి మాత్రలు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి :మీజిల్స్, రూబెల్ల వ్యాధి నిర్మూలన కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

వైద్యురాలు : పిల్లలకు ప్రాణాంతకంగా మారిన మీజిల్స్ (తట్టు), రూబెల్ల వ్యాధి నిర్మూలనకు ఈ నెల 17న టీకాలను 9 నెలల బిడ్డ నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు ఖరీదైన వ్యాక్సిన్‌ను అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో వేయనున్నాం.

- ఎల్లారెడ్డి టౌన్

నేడు లింగంపేటకు ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి రాక

లింగంపేట : మండల కేంద్రంలో శనివారం జరిగే పార్టీ కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి వస్తున్నట్లు పార్టీ అధ్యక్షుడు ఎల్లమయ్య తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండలపార్టీ మాజీ అధ్యక్షుడు శంకర్‌గౌడ్‌తో పాటు కొందరు పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

బాధిత కుటుంబానికి రూ. 40వేల నగదు అందజేత


బాధిత కుటుంబానికి డబ్బును అందజేస్తున్న నల్లమడుగు సురేందర్

లింగంపేట : మండలంలోని కన్నాపూర్ తండాలో గతనెల 23న కందకం కాలువలో పడి మృతి చెందిన చిన్నారులు శైలజ, కార్తీక్‌ల కుటుంబానికి శుక్రవారం నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమడుగు సురేందర్ రూ.40వేల నగదును అందజేశారు. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నుంచి రూ.50వేలు ఆర్థిక సహాయం అందిస్తామని శాసనమండలి ప్రతిపక్షనేత షబ్బీర్అలీ ప్రకటించారు. రూ.10 వేలు ముందుగానే అందించారు. మిగిలిన రూ.40వేలు తండ్రి లావర్య రాంచందర్, తల్లి మంజులకు అందించారు. కుటుంబానికి ప్రభుత్వం అందిస్తానన్న సహాయాన్ని తొందరగా అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అలువేణినరేశ్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు గుర్రం కిష్టయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ అబ్దుల్ నయీం ఉన్నారు.

రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలన..

తాడ్వాయి: రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ నల్లమడుగు సురేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని రెడ్డి సంఘం భవనంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే అందరికి పండగా ఉంటుంది అనుకుంటే ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రోజుకో మాట చెప్పుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ,డబుల్‌బెడ్‌రూమ్‌ల ఇళ్ల నిర్మాణం తదితర ఎన్నో హామీలు ఇచ్చారని ఇప్పటికి పూర్తి స్థాయిలో ఏ హామీ నెరవేరలేదన్నారు.నియోజకవర్గంలో ఎక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం జరగలేదన్నారు.

రైతుల భూసర్వేలను విజయవంతం చేయండి: ఆర్డీవో


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో దేవేందర్‌రెడ్డి

ఎల్లారెడ్డి టౌన్ : డివిజన్ పరిధిలోని నాగిరెడ్డిపేట, లింగంపేట, గాంధారి, ఎల్లారెడ్డి మండలాలలో జరుగుత్ను రైతు భూసర్వేను పకడ్బందీగా, వేగవంతం చేయాలని ఆర్డీవో దేవేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో 4 మండలాల రెవెన్యూ శాఖల తహసీల్దార్‌లు, సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మండలాలలోని గ్రామాలలోని ప్రభుత్వ భూములకు సంభందించిన వివరాలతో పాటు రైతులకు సంభందించిన పట్టపాసుబుక్‌ల వివరాలు, 1బీలో నమోదైన వివరాల రికార్డులను పరిశీలించాలని తెలిపారు. వీటికి సంభందించిన నిర్దేశిత 23 గడుల ఫార్మట్‌లో పూర్తి వివరాలతో నమోదు చెయ్యాలని ఆయన సూచించారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పూర్తి పారదర్శకంగా నమోదు చెయాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న నీటి ట్యాక్స్‌లను పూర్తిగా వసూల్లు చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు నాగిరెడ్డిపేట, లింగంపేట, గాంధారి, ఎల్లారెడ్డి మంత్రు నాయక్, లక్ష్మణ్, శ్రీనివాస్, వరలక్ష్మీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డివిజన్ కేంద్రంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం


ఎల్లారెడ్డిలో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

ఎల్లారెడ్డి టౌన్ : పట్టణంలో వరలక్ష్మీ వ్రతం, పూజలను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. శ్రావణమాస వరలక్ష్మీ వ్రతం కావడంతో ఎల్లారెడ్డి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు ఉదయం నుంచే ప్రత్యేక పూజలతో పాటు వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. తమ ఇళ్లల్లో సైతం లక్ష్మీదేవతను అందంగా అలకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నాగిరెడ్డిపేటలో..

నాగిరెడ్డిపేట: శ్రావణమాసం పర్వదినాలను పురస్కరించుకోని శుక్రవారం నాడు మండల కేంద్రంలో మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాలయంలో వరలక్ష్మీవ్రతం ప్రత్యేక పూజలు జరిపారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు రామాలయానికి ఉదయమే తరలివచ్చి వ్రతంలో పాల్గొన్నారు.దేవి ఆశీస్సులతో ప్రతీ ఒ కుటుం సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు


'పుట్టిన శిశువుకు ముర్రుపాలు అమృతం వంటివి'

ఎల్లారెడ్డి టౌన్ : పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విశాలదేవి అన్నారు. శక్రవారం మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-1లో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పుట్టిన శిశువుకు తల్లి యొక్క ముర్రుపాలు పట్టాలని బాలింతలకు, గర్భిణులకు సూచించారు. తల్లిబిడ్డల ఆరోగ్యానికి ముర్రుపాల న పట్టబం మంచిదన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ నాగవ్వ, ఐసీడీఎస్ కార్యకర్త దుర్గ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌పై దాడికి నిరసనగా ప్రధాని దిష్టిబొమ్మ దహనం

కామారెడ్డి: వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీపై గుజరాత్‌లో బీజేపీ పార్టీకి చెందిన వారు దాడి చేసినందకు నిరసనగా కామారెడ్డిలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు నిజాంసాగర్ చౌరస్తాలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకులు నల్లవెల్లి అశోక్ మాట్లాడుతూ గుజరాత్‌లో వరదబాధితులను పరామర్శించేందుకు వెళ్లిన రాహుల్ గాంధీపై బీజేపీ నాయకులు దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు.

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే.. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు
జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి
జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



60 రోజుల్లో 60 టీఎంసీలు

● శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవం ● గోదావరి నీళ్లు రివర్స్ పంపింగ్
● ఆయకట్టు రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

ఆర్మూర్: ఒకవైపు పూడిక ముప్పు, మరోవైపు గోదావరిలో నీటి లభ్యత తగ్గి భవిష్యత్ ప్రశ్నార్థకమవుతున్న సమయంలో రివర్స్ పంపింగ్ శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవంగా కనిపిస్తోంది. శ్రీరామసాగర్ ప్రాజెక్టు నిండక సాగునీటి ఇబ్బంది లెదురవుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నీళ్ల కిందనుంచి పైకి తీసుకరావాలని నిర్ణయించింది. రూ. 1061 కోట్లు మంజూరు చేసి, టెండర్లు కూడా ఖరారు చేసింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గోదావరికి అడ్డంగా నిర్మించారు. పై నుంచి నీరు ప్రాజెక్టులోకి చేరేది. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం సఫలమైతే కింద నుంచి కూడా ప్రాజెక్టులోకి నీరు రానుంది. ప్రాజెక్టుకు కింద సుమారు వందల కిలో మీటర్ల దూరంలో గోదావరి నీళ్లు ఎత్తిపోతల ద్వార శ్రీరాంసాగర్ లోకి మళ్లించే ప్రయత్నం చేస్తోంది. మొత్తం ఏడు ఎత్తిపోతల ద్వార నీరు పైకి మళ్లిస్తారు. సుమారు 100 కిలో మీటర్లు వరద కాలువనే వినియోగించనున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో ఎత్తిపోతల పథకాలు నిర్మించి ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి మళ్లిస్తారు. ఎల్లంపల్లి నుంచి 102 కిలో మీటర్ల వద్ద (నందిమేడారం) వరద కాలువలో కలుపుతారు. ఇక్కడి నుంచి పైకి శ్రీరాంసాగర్‌కు మళ్లిస్తారు. పైకి శ్రీరాంసాగర్‌లో కి నీరు మళ్లించడానికి మూడు ఎత్తిపోతలు నిర్మిస్తారు. ఈ నీరు వస్తే ఆయకట్టును ఎంతో ఆదుకున్నట్లవుతుంది.

మహారాష్ట్ర వరదల పైనే ఆధారం..

ప్రస్తుతం మహారాష్ట్ర వరదలపైనే ఆధారపడాల్సి వస్తోంది. మహారాష్ట్రలో వర్షాలు కురిస్తేనే ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో వస్తుంది. ప్రస్తుతం తెలంగాణతో పా టు మహారాష్ట్ర లోనూ వర్షాభావం ఏర్పడింది. అంతేగాక మహారాష్ట్రలో చిన్నా, పెద్దా ప్రాజెక్టులు సుమారు 12 ని ండాలి. జైక్వాడ్ ప్రాజెక్టు శ్రీరాంసాగర్ కంటే పెద్దది. 102 టీఎంసీల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం 60 టీఎంసీల నీరుంది. ఈ ప్రాజెక్టు నిండిన తర్వాత కిం దనున్న ప్రాజెక్టులు నిండుతాయి. 2013 లో తెలంగాణలో వర్షాలు అంతగా కురువకున్నా , మహారాష్ట్రలో కురిసిన వర్షాలతో నిండిపోయింది.

తగ్గిన నీటి లభ్యత...

గోదావరిలో ఎగువన నీటి లభ్యత బాగా తగ్గింది. 20 ఏళ్లలో 196 టీఎంసీలకు పడిపోయింది. గోదావరి నీటి లభ్యత 196 టీఎంసీలుంటే ప్రాజెక్టులోకి వచ్చేనీరు చాలా తక్కువగా ఉంది. 2015-16 లో కేవలం రెండు టీఎంసీలు మాత్రమే వచ్చింది. ప్రాజెక్టు చరిత్రలో ఇదే అతితక్కువ ఇన్‌ఫ్లో కావడం విశేషం. ఈయేడు కూడా ఇప్పటి వరకు ఆశించిన ఇన్‌ఫ్లో రాలేదు. ఇప్పటి వరకు కేవలం 1.162 టీఎంసీల నీరు మాత్రమే వచ్చింది. ఆగస్టు, సెప్టెంబర్ లో నీరు వస్తుందనే ఆశాభావంతో ఉన్నారు. గతంలో ఆ గస్టు, సెప్టెంబర్ లో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులోకి నీరు వచ్చిన సందర్భాలున్నాయి.

ఆయకట్టు రైతుల్లో

చిగురిస్తున్న ఆశలు..

పునరుజ్జీవం పథకం రైతుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. ఈ పథకం పూర్తయితే రోజుకో టీఎంసీ చొప్పున 60 రోజులలో 60 టీఎంసీల నీరు వస్తోంది. ఈ నీరు నిజామాబాద్ జిల్లాతో పాటు, లోయర్ మానేరు నుంచి శ్రీరాంసాగర్ వరకు ఉన్న ఆయకట్టుకు సరిపోతుంది. లోయర్ మానేరు నుంచి కిందకు ఎస్సారెస్పీ నుంచి నీరు ఇవ్వాల్సిన అవసరముండదు. ఎల్లంపల్లి నుంచి లోయర్ మానేరుకు కాళేశ్వరం నీళ్లు అందిస్తారు. ఈ నీటిని లోయర్ మానేరు కింద అందిస్తారు. కాళేశ్వరం వద్ద నీరు పుష్కలంగా ఉంది. శ్రీరాం సాగర్‌లోకి ఇప్పటి వరకు ఒక్క టీఎంసీ వస్తే కాళేశ్వరం వద్ద 210 టీఎంసీల నీరు కిందకు వెళ్లింది. ఏడు ఎత్తిపోతల పథకాలు విజయవంతంగా నడిస్తే శ్రీరాంసాగర్ జలకళను సంతరించుకోనుంది.

10న సీఎంచే శంకుస్థాపన...

శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 10న శంకుస్థాపన చేయనున్నారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు వద్దనే శిలాఫలకం ఆవిష్కరిస్తారు. దీనికి సంబంధించి ఏర్పాట్లను మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. కాళేశ్వరం ఎతి పోతల పథకంలో ప్రశాంత్‌రెడ్డి క్రియాశీలంగా ఉన్నారు.



రివర్స్ పంపింగ్ మ్యాప్

బాల్కొండలో లక్షా 23 వేల ఎకరాలకు నీరు..

ఈ ప్రాజెక్టు వల్ల బాల్కొండ నియోజకవర్గంలో లక్ష 32 వేల ఎకరాలకు సాగు నీరందనుంది. ఇందులో 90 వేల ఎకరాల కొత్త ఆయకట్టు కాకతీయ కాలువకింద 12 వేలు, లక్ష్మీ కాలువకింద 18 వేలు, చౌట్‌పల్లి హనుమంత్‌రెడ్డి ఎత్తిపోతల కింద 12 వేల ఎకరాలకు నీరందుతుంది. కొత్తగా 90 వేల ఎకరాలు స్థిరికరించనున్నారు. వరద కాలువ, కాకతీయ కాలువ మధ్యలో కొత్తగా 20 వేల ఎకరాలకు నీరందుతుంది. ప్రాణహిత చేవెళ్ల 20వ ప్యాకేజీ కింద 70 వేల ఎకరాలకు ఏడు టీఎంసీల నీరు కేటాయించను న్నారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు ఏడు టిఎంసిలు కేటాయించారు. నిజామాబాద్ రూరల్‌లో లక్షా 20 వేల ఎకరాలకు, కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజక వర్గాలలో లక్ష ఎకరాలకు నీరందిస్తారు.

గొర్రెల యూనిట్‌ల పంపిణీలో

అక్రమాలకు తావులేదు

నిజామాబాద్ అర్బన్: గొర్రెల పంపిణీలో అక్రమాలకు తావులేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ యోగితారాణా అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన గొర్రెల రీసైక్లింగ్‌పై ఆమె స్పందించారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన గొర్రెలన్నింటిని ఒక్కటే రోజులో తనిఖీ చేస్తామన్నారు. వాహనాల నుంచి పంపిణీ వరకు అనుమతి తప్పనిసరి చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే వదిలిపెట్టమని పేర్కొన్నారు. 18 ఏళ్ల నుంచి అర్హులైన గొల్ల, కుర్మల సహకార సంఘాల్లో సభ్యులైన ప్రతీ అర్హులకు గొర్రెలు ఇస్తున్నామన్నారు. మొదటి విడతలో జిల్లాలో 9631 యూనిట్‌లు లక్ష్యం కాగా, ఇప్పటికీ 2670 యూనిట్‌లు గ్రౌండింగ్ అయినట్లు కలెక్టర్ తెలిపారు. 27.72 శాతం పంపిణీలో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని గ్రౌండింగ్‌లో రెండో స్థానంలో ఉందన్నారు. ఇతర జిల్లాలలో గొర్రెలను అమ్మడం, కొనడం జరిగిందని కానీ మన జిల్లాలో అలాంటి సంఘటనలు జరగలేవన్నారు. గొర్రెల యూనిట్‌ల విషయంలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఏడాది పాటు యూనిట్‌లను అమ్మవద్దని ఆమె అన్నారు. ప్రతి గొర్రెకు ఇన్సూరెన్స్ చేశామని, గొర్రెలు కొన్న వెంటనే ఇన్సూరెన్స్ అమల్లోకి వస్తుందన్నారు. గొర్రెలను తీసుకువచ్చేటప్పుడు ప్రమాదాలు జరిగిన, ఒకవేళ గొర్రెలు మరణించిన వాటికి సంబంధించిన పూర్తి డబ్బులు తిరిగివస్తాయన్నారు. గ్రామాల్లో వీఆర్‌వో, వీఆర్‌ఏలు నోడల్ అధికారులుగా గొర్రెల యూనిట్‌లపై నియమించామన్నారు. ఎవరైనా గొర్రెలను అమ్మితే టోల్‌ఫ్రీ నెంబర్‌కు, గ్రామాల్లో నోడల్ అధి కారులకు సమాచారం అందించాలన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా గ్రౌండింగ్ అయిన 2670 యూనిట్‌లకు ఒకేసారి సర్వే చేశామన్నారు. తహశీల్దార్, పశుసంవర్థక శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఉదయం 6గంటల నుంచి 11 గంటల వరకు ప్రతి యూనిట్‌ను సర్వే చేసి సాయంత్రంలోగా రిపోర్ట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన గొర్రెల పంపిణీపై పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి 15 రోజులకోసారి గొర్రెల యూనిట్‌లపై సర్వే చేయడం జరుగుతుందన్నారు. గొర్రెలను ఇతర జిల్లాలకు తరలించాలంటే తప్పనిసరిగా ఆర్‌టీఏ అనుమతి తీసుకోవాలన్నారు. ఎక్కడ రీసైక్లింగ్ జరగడం లేదని ఇతర జిల్లాలకు గొర్రెల పంపిణీని నియంత్రిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జేసీ రవీందర్‌రెడ్డి, డీఎఫ్‌వో ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశం, డీఎంఅండ్‌హెచ్‌వో వెంకట్, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ యోగితారాణా

గొర్రెల రీ సైక్లింగ్‌పై సీఎం ఆదేశాలు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

గొర్రెల పంపిణీలో జరుగుతున్న గోల్‌మాల్‌పై సీఎం కేసీఆర్ స్పందించారు. 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన గొర్రెల రీసైక్లింగ్‌పై దర్యాప్తు చేయాలని అన్ని జిల్లాల కలెక్ట ర్లను ఆదేశించారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సీఎంవో నుంచి జిల్లా కలెక్టర్లకు సమాచారం శుక్రవారం అందింది. ఈ సమాచారంపై వెంటనే కలెక్టర్ స్పందించారు. అన్ని మండలాల అధికారులతో మాట్లాడారు. ప్రతి మండలంలో లబ్ధిదారులకు పంపిణీ జరిగిన గొర్రెలను పరిశీలించాలని ఆదేశించారు. అనంతపూర్ నుంచి వచ్చిన గొర్రెలు ఉన్నాయా, లేవా పరి శీలించాలని కోరారు. గొర్రెలు ఇతరుల చేతులకు వెళ్లి పోతే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులు ఇతరులకు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులకు తెలిపారు. ఏపీ నుంచి కాక జిల్లాలోకానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలోకానీ కొనుగోలు చేస్తే ఆ అధికారులపైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు పంపిణీ చేసిన గొర్రెలు నిబంధనల ప్రకారం ఉన్నాయా, లేదా వయస్సు తక్కువగా ఉన్నవి కానీ, ఇతర జబ్బులు వచ్చిన గొర్రెలు కానీ పంపిణీ చేశారా అనే అంశాలను పరిశీలించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. సీఎంవో నుంచి ఆదేశాలు రావడంతో అధికారులు హుటాహుటీన సమావేశమై నిర్ణయం తీసుకున్నారు.

పశుసంవర్ధక శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష

గొర్రెల రీసైక్లింగ్‌పై 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంపై కలెక్టర్ శుక్రవారం ఉదయం తన చాంబర్‌లో పశుసంవర్థక శాఖ అధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పంపిణీ చేసిన గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్‌పై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

మెండోర: శ్రీరాం సాగర్ ప్రాజెక్టు పునర్జీవనం పథకం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 10వ తేదీన పోచంపాడ్‌కు రానున్న నెపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ యోగితారాణా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గెస్ట్‌హౌజ్ నుంచి పైలాన్ ఆవిష్కరణకు బయలు దేరే రోడ్డు నిర్మాణ పనులు, పైలాన్ ఏర్పాట్లు బహిరంగ సభ, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, గేస్ట్‌హౌస్, రోడ్డు నిర్మాణాలు, రోడ్డు డివైడర్ వెంట పూలచెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లలో పాల్గొనాలని ఆదేశించారు. బందోబస్తు ఏర్పాట్ల గురించి ఏసీపీని వివరాలు అడిగి తెలుసుకు న్నారు. కలెక్టర్ వెంట జేసీ రవీందర్‌రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ శివశంకర్, ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ రామారావు, ఎంఆర్వో జయంత్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీని వాస్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

● సీఎం పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
● అన్ని శాఖల అధికారులను ఆదేశించిన కలెక్టర్



సీఎం సభాస్థలి ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ యోగితారాణా, అధికారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వంట గ్యాస్ సబ్సిడీకి మంగళం

- గ్యాస్‌పై సబ్సిడీని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం
- ఇక సామాన్యుడికి భారం కానున్న వంటగ్యాస్





ఆంధ్రజ్యోతి, కామారెడ్డి: పెరుగుతున్న నిత్యావసర సరుకులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరో షాక్ ఇచ్చింది. ఇకపై గ్యాస్ ధరకు ప్రతి నెల రెక్కలు రానున్నాయి. నిత్యవసరమైన వంట గ్యాస్ సిలిండర్‌పై క్రమంగా పెంచుతూ సబ్సిడీని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది. వచ్చే ఏడాది మార్చి నాటికి మొత్తం సబ్సిడీని తొలగించి సిలిండర్‌పై రూ. 4 పెంచాలని నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై మోయలేని భారం పడనుంది. కామారెడ్డి జిల్లాలోని గ్యాస్ వినియోగదారులపై సంవత్సరానికి రూ.1.10 కోట్ల భారం పడనుంది. ఒకే సారి కాకుండా రూ.4 పెంచుతూ రాయితీకి మంగళం పలకనుంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో వినియోగదారుల్లో ఆందోళన నెలకొంటుంది.

జిల్లాలో 1.90లక్షల గ్యాస్ కనెక్షన్‌లు

కామారెడ్డి జిల్లాలో 20 గ్యాస్ ఏజెంట్లు ఉన్నాయి. హెచ్‌పీసీఎల్, బీబీసీఎల్, ఐవోసీఎల్ సంబంధించి ప్రతి నెల గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 1,90,752 గ్యాస్ కనెక్షన్‌లు ఉండగా ఇందులో సింగిల్ సిలిండర్‌లు 63,487, డబుల్ సిలిండర్ లు 54,991, దీపం కనెక్షన్‌లు 42,639, సీఎస్‌ఆర్ కనెక్షన్‌లు 29,635, కమర్షియల్ కనెక్షన్‌లు 772 ఉన్నాయి. ప్రస్తుతం సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ రూ. 475.40 పైసలుగా ఉండగా గ్యాస్ ఏజెన్సీలు రూ. 630 వినియోగదారులకు అందజేస్తున్నారు. రూ. 153 సబ్సిడీ డబ్బులను వినియోగదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. గ్యాస్ సిలిండర్‌ను ఇంటి వద్దకు తీసుకు వచ్చి సరఫరా చేస్తున్నందుకు అదనంగా రూ.30 తీసుకుంటున్నారు. ఇప్పటికే భారంగా భావిస్తున్న సామాన్యులకు సబ్సిడీ ఎత్తివేత కారణంగా మరింత భారంగా మారనుంది.

జిల్లాపై రూ.1.10 కోట్ల భారం

వంట గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ ఎత్తివేసేందుకు ప్రతి నెల సిలిండర్‌పై రూ.4 పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వంట గ్యాస్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయంతో జిల్లాలోని వంటగ్యాస్ వినియోగదారులపై ప్రతి సంవత్సరం రూ.1.10 కోట్ల భారం పడనుంది. జిల్లాలో 1,90,752 గ్యాస్ సిలిండర్‌లకు నెలకు రూ.4 పెంచితే వినియోగదారులపై రూ.76 లక్షల భారం ప్రతి నెల ప్రజలపై పడనుంది. అలాగే ఏడాది పాటు పెంచిన ధరలను లెక్కిస్తే రూ.1.10 కోట్ల భారం గ్యాస్ వినియోగదారులపై పడనుంది. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సామాన్యులకు వంట గ్యాస్ రావడంతో మరింత భారం కానుంది. సబ్సిడీ ఎత్తి వేయడంతో మళ్లీ కట్టెల పోయ్యే దిక్కవుతుందని వినియోగ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీ ఎత్తివేతలో భాగంగా వినియోగదారులపై పెంచనున్న ధరను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆత్మీయ అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ

- జిల్లా అంతటా రాఖీ పండుగ సందడి
- వెలసిన రాఖీల దుకాణాలు - స్వదేశీ రాఖీలే వాడాలి
- చైనా రాఖీలను బహిష్కరించాలని ప్రజల పిలుపు





కామారెడ్డి పట్టణంలో వెలసిన రాఖీల దుకాణాలు..

కామారెడ్డి: ఆత్మీయ అనుబంధాలకు, అన్న చెల్లెళ్ల అనురాగాలకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తోంది. రాఖీ పండుగ వస్తుంది అనగానే ఇళ్లల్లో అన్న చెల్లెళ్ల అక్క తమ్ముళ్ల సంబుర పడిపోతారు. వారం రోజుల ముంది నుంచే రాఖీ పండుగ సంబురాలు కనిపిస్తాయి. రాఖీ పండుగ సమీపిస్తుండడంతో జిల్లా అంతటా రాఖీ సందడి నెలకొంది. జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణంలోని దుకాణాల్లో రాఖీలు వెలిసాయి. ఇప్పటి నుంచే చెల్లెళ్లు, అక్కలు, అన్నయ్యల కోసం, తమ్ముల కోసం రాఖీలు కొనుగోలు చేస్తున్నారు. రకరకాల రాఖీలు దుకాణాల్లో లభిస్తుండడంతో నచ్చిన రాఖీలను ఎంచుకొని కొనుగోలు చేస్తున్నారు. సోమవారం రాఖీ పండుగ ఉండడంతో చెల్లెళ్లు, అక్కలు, అన్నయ్యలు, తమ్ముళ్ల వద్దకు వెళ్లి రాఖీలు కట్టడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. రాఖీ పండుగ అంటేనే ఎంతో ఇష్టపడే చెల్లెళ్లకు, అక్కయ్యలకు అన్నయ్యలు, తమ్ముళ్ల మరిచిపోలేని బహుమతులు అందిస్తారు. ఇప్పటికే జిల్లాలో బ్రహ్మకుమారిలు ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు కార్యాలయాల్లో రాఖీలను కట్టి రాఖీ పండుగ విశిష్టతను తెలుపుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థులతో రాఖీలు కట్టిస్తూ నీవు నాకు రక్ష నేను నీకు రక్ష అంటూ విద్యార్థులతో వాగ్దానాలు చేయిస్తున్నారు. స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి రాఖీ పండుగ విశిష్ఠతను వివరిస్తున్నారు. చైనా రాఖీలు వాడవద్దని వారు పిలు పునిస్తున్నారు. స్వదేశంలో తయారైన రాఖీలను కొనుగోలు చేయాలని కోరుతున్నారు. చైనా దేశం మన దేశంలో వ్యాపారం చేస్తూ డబ్బు సంపాదిస్తూ మనకు శత్రు దేశమైన పాకిస్తాన్‌కు మద్దతు పలుకుతున్నారని ప్రతి నిధులు జిల్లా అంతటా ప్రచారం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద, మండల కేంద్రాల్లో రాఖీల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

భోజన నిర్వాహకులకు వేతనాలు ఇవ్వాలి

● భోజన ఏజెన్సీల రాష్ట్ర అధ్యక్షుడు చక్రపాణి

బిచ్కుంద: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు 18వేల కనీస వేతనాలు ఇవ్వాలని ఏజెన్సీల నిర్వహాకులు రాష్ట్ర అధ్యక్షుడు చక్రఫాణి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహాకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించేందుకు ఏజెన్సీ నిర్వాహాకులు నానా కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. వంటకాలకు కావాల్సిన వస్తువులను ప్రభుత్వం సక్రమంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పలుమార్లు మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహాకుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోక పోవడంపై మండిపడ్డారు. న్యాయమైన డిమాండ్ల అమలు కోసం ఈ నెల 8వ తేది నుంచి జిల్లా కేంద్రంలో రిలే నిరహార దీక్షలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

ఆల్ఫాజోలం తరలిస్తుండగా హైదరాబాద్‌లో పట్టుబడిన జిల్లా వాసులు

ఆంధ్రజ్యోతి,కామారెడ్డి: కల్లులో మత్తు కోసం కలిపే ఆల్ఫాజోలంను తరలిస్తుండగా హైదరాబాద్‌లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసు ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసు అధికారులకు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి రెండున్నర కిలోల ఆల్ఫాజోలతో పాటు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరితో పాటు ఇతర జిల్లాలకు చెందిన మరో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నివాసం ఉండే కిరణ్‌గౌడ్, బాన్సువాడలో మొబైల్ షాప్ నిర్వహిస్తున్న శ్రీకాంత్ ఇద్దరు మరో నలుగురితో కలిసి రెండున్నర కిలోల అల్ఫాజోలంను తరలిస్తుండగా హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కిరణ్‌గౌడ్ కామారెడ్డిలో కల్లు బట్టి నడుపుతుంటాడు. శ్రీకాంత్ బీటెక్ పూర్తి చేసి బాన్సువాడలో మొబైల్ షాపు నిర్వహిస్తున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఎన్‌పోర్స్‌మెంట్ పోలీసులు కామారెడ్డి జిల్లాకు వచ్చి కిరణ్‌గౌడ్ ఇంట్లో సోదాలు చేయగా అక్కడ 200ల గ్రాముల అల్ఫాజోలం లభించింది. అల్ఫాజోలం లాంటి మత్తు పదర్థాలను కలిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

'రూబెల్లా టీకాలు వందశాతం వేయాలి'




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి: రూబెల్లా వ్యాక్సిన్ టీకాలు జిల్లాలో వందశాతం వేయాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మిజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్ జిల్లా టాస్క్ పోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 9 రకాల పోస్టర్లను కలెక్టర్ అవిష్కరించారు. సమాజంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మిజిల్స్, రూబెల్లా టీకా తప్పక ఇప్పించాలన్నారు. ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రణాళికను జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డా.మధుశ్రీ వివరించారు. విద్యాధికారులు పాఠశాల విద్యార్థుల హాజరు కేటాయించబడిన ఉపాద్యాయుల గదులు నీటి వసతి ఈ నెల 17వ తేదీ నుంచి పాఠశాల ప్రకారం తేదీలను సూచనలను జిల్లా సంక్షేమాధికారులు వారి వసతి గృహల్లో పిల్లలను ఎంఆర్ టీకాలు ఇప్పించే విధంగా సహకారించాలన్నారు. ఈ సమావేశంలో సీపీవో శ్రీ నివాస్, డా. అజయ్ కుమార్, జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారులు సంజీవరెడ్డి, వేణుగోపాల్, సూర్యాప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.


నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్ అందించాలి..

జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలకు ప్రభుత్వం అందిస్తున్న నోట్ పుస్తకాలు, యూనిఫామ్ తదితర సామాగ్రి వందశాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ విద్యాధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ భవనంలో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో టాయిలెట్స్ పూర్తిస్థాయిలో నిర్మించాలన్నారు. ఇందులో విద్యాశాఖ అధికారి మదన్‌మోహన్, ఏడీ నర్సింహారావు, శకుంతల పాల్గొన్నారు.











నిజామాబాద్ జిల్లా అర్సపల్లిలో ఎండిన వరి పంట

వరుణా.. కరుణించవా?

» 20 రోజులుగా జాడ లేని వర్షాలు » ఉభయ జిల్లాల్లో ఎండుతున్న వరి, ఇతర పంటలు » బీటలు వారుతున్న భూములు » ఆందోళనలో రైతులు



కామారెడ్డి జిల్లాలో నీరు లేక ఎండుతున్న మొక్కజొన్న పంట

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్ జిల్లాలోని బడా భీంగల్ గ్రామం మేజర్ గ్రామ పంచాయతీ. భీంగల్ మండలంలోని ఈ గ్రామంలో 400లకు పైగా రైతులు ఉన్నారు. వీరంతా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. ఈ గ్రామంలో యేటా వర్షాకాలంలో 800 ఎకరాలపైగా సాగు చేస్తారు. మండలం పరిధిలో చెరువులు, బోర్ల కింద సుమారు 10వేల ఎకరాల వరకు వరిసాగు చేస్తారు. ఈ యేడాది కూడా ఎక్కువ మంది రైతులు వరినార్లు పోశారు. వర్షాలకు ఎదురు చూశారు. బడాభీంగల్ గ్రామంలో సుమారు 400 ఎకరాలకు పైగా వరిసాగు చేశారు. మొత్తం బోర్ల కిందనే పంట వేయడం వల్ల వర్షాలు పడక ప్రస్తుతం ఎండిపోయే దశలో ఉన్నాయి. కొంతమంది రైతుల పొలాలు పూర్తిగా ఎండిపోయాయి. వరికోసం ఎకరాకు ఆరు నుంచి పదివేల వరకు డబ్బులు ఖర్చు చేసిన రైతులు ప్రస్తుతం పంటలు ఎండిపోతుండటంతో ఆందోళన చెందుతున్నారు. వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ మండలంకు ప్రాజెక్టు కాలువలు లేకపోవడం వల్ల కేవలం చెరువులు, బోర్ల కిందనే సాగు చేస్తున్నారు. బడాభీంగల్ గ్రామానికి చెందిన మోర్తాడ్ చిన్న గంగాధర్ వర్షం రూ. 30వేలకు పైగా పెట్టుబడి పెట్టి నాలుగు ఎకరాలలో నాట్లు వేశాడు. వర్షం ముఖం చాటేసింది. బోర్లు, భూగర్భ జలాలు లేక మొరాయించాయి. పొలం ఎండిపోవడంతో ఆందోళన చెందుతున్నాడు. ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన కోరుతున్నారు. యాసంగిలో నీళ్లు ఉండడం, వర్షాలు వస్తాయనే నమ్మకంతో మొదట పడిన వర్షాలకు వరిసాగు చేశానని ఆ రైతు 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు. ఇదే పరిస్థితి ఆ గ్రామంలోని తర్కం నడిపి సాయిలుకు ఏర్పడింది. ఎంతో కష్టపడి మొదట పడిన వర్షంతో రెండు ఎకరాల పొలం వేశాడు. వర్షం లేదు. చెరువులో నీళ్లు లేవు. బోర్లలో నీళ్లు దగ్గరపడడంతో పొలం ఎండిపోయిందన్నారు. భారీ వర్షాలు పడుతాయని ఆశిస్తే మొదటికే మోసం వచ్చిందని ఆయన తెలిపారు. ఇదే పరిస్థితి నవీపేట మండలం అశోక్ ఫారానికి చెందిన రైతులకు ఏర్పడింది. ఈ గ్రామానికి చెందిన రైతు రాజుతో ఐదు ఎకరాల పంటభూమి ఉంది. దీంతో పాటు 20 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. మొత్తం 20 ఎకరాల వరకు రెండు బోర్ల కింద సాగు చేశాడు. ప్రస్తుతం పది ఎకరాల వరకు పంట ఎండిపోయింది. ఉన్న బోరు నీళ్లతో ఆ పది ఎకరాలు కాపాడుకుంటున్నాడు. వర్షాలమీద ఆశతో వరిసాగు చేశానని ఆయన 'ఆంధ్రజ్యోతి'తో తెలిపాడు. నిజాంసాగర్ నీళ్లు వస్తాయని ఎక్కువగా సాగు చేశానన్నారు. సుమారు 2లక్షల వరకు కౌలుకు, పెట్టుబడికి ఖర్చు పెట్టానని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు డీ54 కాలువ ద్వారా నీళ్లు అందిస్తే పంటలు కాపాడుకుంటామని ఆయన కోరుతున్నాడు. ఇదే పరిస్థితి ఈ గ్రామంలోని సుధాకర్ అనే రైతుకు ఏర్పడింది. ఆయన సుమారు 35వేల వరకు ఖర్చు చేసి ఐదు ఎకరాల పొలం వేశాడు. మొత్తం పొలం నీళ్లలేక ఎండిపోయింది. బోర్లు మొరాయించడంతో ప్రస్తుతం ఏం చేయలేని పరిస్థితిలో ఆ రైతు ఉన్నాడు. ప్రభుత్వం కరెంటు ఇచ్చినా వినియోగించని పరిస్థితుల్లో తాము ఉన్నామని ఆయన తెలిపారు. నిజాంసాగర్‌కు సింగూరు జలాలను తరలించి తమను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నిజామాబాద్ జిల్లాలో ఈ యేడాది ఖరీఫ్‌ను ఎన్నో ఆశలతో మొదట రైతులు మొదలు పెట్టారు. గత యేడాది లాగానే వర్షాలు పడుతాయని ఆశించారు. భారీగా వరి సాగుకు ఉద్యమించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు సగటు వర్షపాతం నమోదు కాలేదు. జిల్లాలో జూన్ నుంచి ఇప్పటి వరకు 490 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా 318 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే పడింది. వాతావరణ శాఖ వారి అంచనాల ప్రకారం జిల్లాలో 49 సెంటీమీటర్ల వర్షం పడాలి. జిల్లాలో జూన్‌లో 19 సెంటీమీటర్లు, జూలైలో 30 సెంటీమీటర్లు పడాలి. జిల్లాలో మాత్రం ఈసారి తక్కువ పడింది. గతంతో పోల్చితే బాగా తక్కువగా ఉంది. ఈ యేడాది జిల్లాలో 4.83 లక్షల ఎకరాలలో పంటలు సాగు అవుతాయని అంచనా వేశారు. ఇప్పటికే కేవలం 3.5 లక్షల ఎకరాలలో మాత్రమే సాగు అయ్యింది. జిల్లాలో వరిసాగు 1.35లక్షల ఎకరాలకు చేరింది. జిల్లాలోని బోధన్, వర్ని, కోటగిరి, రుద్రూర్, నవీపేట, రెంజల్, ఎడపల్లి, మాక్లూర్, జక్రాన్‌పల్లి, డిచ్‌పల్లి, నిజామాబాద్ రూరల్, మోపాల్, ధర్పల్లి, భీమ్‌గల్ మండలాలలో వరి ఎక్కువగా సాగు చేశారు. అప్పుడప్పుడు పడే వర్షాల వల్ల సోయా, మొక్కజొన్న, పప్పుదినుసుల పంటలకు ఇబ్బందులు లేవు. వరిపంట మాత్రమే ఎక్కువగా దెబ్బతింటున్నాయి. భూగర్భ జలాలు తగ్గడంవల్ల ఎక్కువగా ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జిల్లాలో సగటున 8 మీటర్లలోతులో ఈ జలాలు ఉన్నాయి. భారీ వర్షాలు పడుతాయని, నిజాంసాగర్, ఎస్సారెస్పీల నుంచి సాగునీరు అందుతుందనే నమ్మకంతో ఎక్కువ మంది రైతులు వరిసాగుకు వైపు మొగ్గుచూపారు. గత రబీలో ఎక్కువగా దిగుబడి రావడం, చెరువులలో కొద్దిమేర నీళ్లు ఉండటం బోర్ల కింద ఈ సాగు చేశారు. రైతులందరూ బోర్లను ఒకేసారి వినియోగించడం వల్ల భూగర్భ జలాలు తగ్గడంతో కొన్నిచోట్ల రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయి. వచ్చే పదిరోజుల్లో వర్షాలు పడకుంటే ఎక్కువ మొత్తంలో ఎండిపోయే అవకాశం ఉందని రైతులు 'ఆంధ్రజ్యోతి'తో తమ ఆందోళనను వివరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కొన్నిచోట్ల తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నా నీళ్లు లేకపోవడం వల్ల రైతులు వినియోగించడం లేదు. ఎండలు కూడా 34 డిగ్రీకి చేరడం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి ఎక్కువనీరు వరికి అవసరమవుతున్నాయి. వీటితో పాటు మొక్కజొన్న, సోయా, ఇతర పంటలకు కూడా వర్షం పడని చోట బోర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. జిల్లాలోని వరి పంటను కాపాడేందుకు సింగూరు నుంచి నిజాం సాగర్‌కు నీటిని విడుదల చేయాలని కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ నేతలు ధర్నాలు చేస్తున్నారు. బీజేపీ, టీడీపీ పార్టీలు పంటల కోసం నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. జిల్లాలో ఆరుతడి పంటలకు పెద్దగా ఇబ్బంది లేదని కేవలం వరిపంటకు మాత్రమే ఇబ్బందులు ఏర్పడుతున్నాయని జేడీఏ వాజిద్ హుస్సేన్ తెలిపారు. ఎప్పటికప్పుడు నివేదికలు ప్రభుత్వానికి పంపిస్తున్నామని ఆయన వివరించారు.



కామారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లిలో వర్షాల కోసం బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కామారెడ్డి జిల్లాలో ఇలా..

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: కామారెడ్డి జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులపై కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. 20 రోజులుగా వర్షాల జాడ లేకపోవడంతో వేసిన పంటలు ఎండుముఖం పడుతున్నాయి. చిన్నపాటి జల్లులు తప్ప పెద్ద వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో లేదు. చెరువులు, కుంటల్లో నీరు లేక భూగర్భ జలాలు పడిపోతున్నాయి. దీంతో జిల్లాలో వరినాట్ల కోసం దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్న మళ్లు, వరి నాట్లు వేసిన మళ్లు ఎండిపోవడమే కాకుండా వర్షాధార పంటలైన మొక్కజొన్న, పత్తి, సోయాలు వాడిపోతున్నాయి. తొలకరి జల్లులు ముందస్తుగానే పలకరించడంతో కాలం కలిసోస్తుందనే ఆశతో కామారెడ్డి జిల్లా రైతులు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. కానీ కరువు చాయలు కమ్ముకోవడంతో రైతుల ఆశలన్నీ ఆవిరవుతున్నాయి. వర్షాలు లేకపోవడంతో రైతులు సైతం 10 రోజులుగా వరినాట్లు వేయడం ఆపివేశారు. ఈ ఖరీఫ్‌లో 4లక్షల 87వేల ఎకరాల్లో పంటలు సాగు కావాల్సి ఉండగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఇప్పటివరకు జిల్లాలో 3,17,174 ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయి. జిల్లాలో ఇప్పటివరకు 7,677.9 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదు కావాల్సి ఉండగా 6985.4 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. జిల్లాలో 10 మండలాల్లో సాధారణ వర్షాపాతం కంటే తక్కువ వర్షాపాతం నమోదైంది. ఇదే పరిస్థితి మరో వారం రోజులు ఉంటే వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయి భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండుతున్న పంటలు..

20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో కామారెడ్డి జిల్లాలో రైతులు వేసిన పంటలు ఎండుముఖం పడుతున్నాయి. పంటపొలాల్లో నీరు లేక బీటలు వారుతున్నాయి. ఇప్పటివరకు దుక్కులు దున్నడానికి విత్తనాల పెట్టుబడులు తెచ్చి పెట్టినప్పటికి కాలం అనుకూలించకపోవడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతుల్లో ఆందోళన నెలకొంటోంది. ఒక్కటైనా గట్టివాన కురుస్తే తమ పంటలు దక్కుతాయని ఆశతో ఆకాశం వైపూ చూస్తున్నారు. మేఘాలు కమ్ముకస్తున్నప్పటికీ వర్షాలు కురుస్తలేవు. కాలం గడుస్తున్న కొద్ది రైతుల్లో ఆశలు ఆవిరవుతన్నాయి. వర్షాలు కురవక చెరువులు, కుంటల్లోకి నీరు రాక పంటలకు నీరు అందుతుందోలేదనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

వర్షాల కోసం ఎదురుచూపులు..

కొద్ది రోజులుగా వరుణుడి జాడ లేకపోవడంతో వర్షాల కోసం రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాలు కురవాలంటే దేవతలకు జలాభిషేకాలు చేస్తున్నారు. వర్షాలు కురిస్తే పంటలకు ఊపిరి పోసినట్లు అవుతుందని వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదు..

కామారెడ్డి జిల్లాలో సాధారణ వర్షాపాతం కంటే తక్కువ వర్షాపాతం నమోదైంది.జిల్లాలో ఇప్పటివరకు 7,677.9 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 6985.4 మిల్లీమీటర్ల వర్షాపాతం మాత్రమే నమోదైంది. ఈ వర్షకాలం ప్రారంభంలో విస్తారంగానే వర్షాలు పడ్డాయి. అదే ఆశతో వర్షాలు కురుస్తాయని భావించిన రైతులు విస్తారంగా పంటలను సాగు చేశారు. కానీ వర్షాలు ముఖం చాటేయడంతో రైతుల ఆశలన్నీ ఆడియాశలవుతున్నాయి. 20 రోజులుగా చినుకు జాడ లేకపోవడంతో జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితు లు నెలకొంటున్నాయి. జిల్లాలోని సదాశివ నగర్, గాంధారి, మాచారెడ్డి, బాన్సువాడ, బీర్కుర్, నిజాంసాగర్, నాగిరెడ్డిపేట్, పిట్లం, ఎల్లారెడ్డి తదితర మండలాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షాపాతం నమోదైంది.



నిజామాబాద్ జిల్లా ముల్లంగి శివారులో ఎండిపోతున్న వరి పంట



సదాశివనగర్‌లో ఎండిపోతున్న పత్తి పంట





వర్షాలు లేక పంటలు ఎండుతున్నాయి..

జూన్ నెలలో అతి తక్కువ వర్షం కురువడంతో అనేక చోట్ల పంటలు ఎండుదశకు చేరుకున్నాయి. ఎకరాన రూ.10వేల చొప్పున 5 ఎకరాలు కౌలుకు తీసుకోని పత్తిపంట సాగు చేశాను. మొదట్లో వర్షాలు కురువడంతో అధిక పెట్టుబడితో పంటలు సాగు చేశాను. వర్షాభావ పరిస్థితుల వల్ల పత్తిపంట ఆశించిన విధంగా పెరగకపోగా పూర్తిగా ఎండుదశకు చేరుకుంటోంది. రెండుమూడు రోజుల్లో వర్షాలు కురువకపోతే పంట ఎండిపోయి ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉంది.

- రమేశ్, రైతు, భూంపెల్లి, కామారెడ్డి జిల్లా

నిజాంసాగర్‌ను నమ్మి పంటలు వేసుకున్నాం...


నిజాంసాగర్ ప్రాజెక్టును నమ్మి వరి పంటలను సాగు చేశాను. సుమారు 5 ఎకరాల కౌలుభూమిలో వరినాట్లు వేయక వర్షాలు పడటం లేదు. చెరువులో సైతం నీరు తగ్గిపోతుండటంతో పంటలు పండుతాయా అన్నది సందేహంగా మారింది. సింగూరు నీటిని నిజాంసాగర్‌కు విడుదల చేసి నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలి. లేకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సింగూరు నుంచి సాగునీటి విడుదలకు చర్యలు చేపట్టాలి.



పార్వతి ప్రవీణ్, యువరైతు, రుద్రూరు, నిజామాబాద్ జిల్లా



కామారెడ్డి మండలంలో ఎండిపోయిన పంటను చూపిస్తున్న రైతు



వర్ని శివారులో వరినారు ఎండిపోవడంతో దిగులుగా కూర్చున్న రైతు




మద్నూర్‌లో వాడిపోతున్న సోయాపంట



రుద్రూరు శివారులో ఎండిపోతున్న వరిపంట

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45

PVR ఇన్ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40

PVR బంజారాహిల్స్ -1.00,4.05,7.35

PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40

PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ 1.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40

Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45

Cinépolis CCPL - MALKAJGIRI సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00

Cinépolis ATTAPUR సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45

TIVOLI SECUNDERABAD 10.50,1.50,7.45,10.30

Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

MIRAJ CINEMAS మీరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50

ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25

T ఎ/సి - 2.00,6.00,9.00

INOX GVK జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40

INOX M.P. Mall 1.20,4.20,7.20,10.20

ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30

ASIAN CINEMAS ATTAPUR ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20

ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

BVK MULTIPLEX L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15

ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15

ASIAN CINEMAS 11.00,1.25,7.40,10.00

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20

ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గెల్యాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి 70 ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజి - దమ్మాపేట
లక్ష్మీశ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ


ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

నేడే చూడండి




సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

- మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
- భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
- రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
- ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
- లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
- సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
- లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00

- PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45
- PVR - మాదాపూర్ 4.10,10.30
- PVR - బంజారాహిల్స్ 10.15,7.55
- PVR - పంజాగుట్ట 11.00,7.25
- PVR - కూకట్‌పల్లి 12.40,7.15
- INOX - బంజారాహిల్స్ 1.30,7.40
- INOX - కాచిగూడ 1.00, 7.10
- Cinemas Ameerpet - అమీర్‌పేట్ 10.45,10.50
- Cinemas Shameerpet - శామీర్‌పేట్ 4.50
- Cinépolis - కూకట్‌పల్లి 11.00,6.30
- Cinépolis మల్కాజ్‌గిరి 11.10,7.35
- Cinépolis అత్తాపూర్ 2.10,10.30
- TIVOLI - సికింద్రాబాద్ 11.00,1.40
- Cine Planet - కొంపల్లి 10.45,7.40
- దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
- - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
- ASIAN - ఉప్పల్ 10.50,7.40
- ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
- ASIAN - అత్తాపూర్ 10.50,4.30
- ASIAN RADHIKA - కాప్రా 10.50,4.40
- ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.15
- BVK MULTIPLEX - ఎల్.బి.నగర్ 2.10.,7.45
- ASIAN షా - చింతల్ 11.15,6.15
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్	తేజా మ్యాక్స్ - సూర్యాపేట్	మహేశ్వరి - కొత్తగూడెం
నర్తకి ఎ/సి - ఖమ్మం	కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ	భద్రాద్రి - భువనగిరి
రాజా డీలక్స్ - కరీంనగర్	శ్రీనివాస - సిద్దిపేట	నటరాజ్ - జగిత్యాల
అశోకా - నిజామాబాద్	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - జడ్చర్ల
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	రాజేష్ - గోదావరిఖని	శ్రీనివాస - మహబూబాబాద్

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
- లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
- Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- BVK MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతీమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
- రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
- ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
- లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
- Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- BVK MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతీమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
PVR మాదాపూర్ - 10. 20PM
PVR బంజారాహిల్స్ - 1.00PM
PVR పంజాగుట్ట ఎ/సి - 4.10PM
PVR కూకట్‌పల్లి - 4.20,10.45PM
INOX బంజారాహిల్స్ - 1.00,6.55
RC Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ - 4.25PM
RC Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.25PM
Cinépolis మల్కాజ్‌గిరి 10.30PM
Cinépolis ఎ/సి - అత్తాపూర్ 7.25PM
Cine Planet - కొంపల్లి 1.40,10.40
దిల్‌సుఖ్‌నగర్ - 11.00,7.50
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
ASIAN CINE SQUARE - ఉప్పల్ 1.45,4.40,10.35
ASIAN LAXMIKALA CINEPRIDE 11.15,2.30,6.15,9.15
ASIAN ఎ/సి - కూకట్‌పల్లి 1.50,7.20
ASIAN - అత్తాపూర్ 1.40,10.15
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా 1.45PM
MULTIPLEX ఎల్.బి.నగర్ - 4.45,10.45
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC Cinemas **ప్రతిమ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్**
SVC Cinemas **కృష్ణ కళామందిర్ 70 ఎంఎం ఎ/సి - జనగాం**
SVC Cinemas **శ్రీతిరుమల 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం**

Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి రాంనగర్

మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15AM | Cine Planet - కొంపల్లి 11.00AM

PRASADS ఎ/సి - 12.45PM
PVR ఎ/సి - 05.00PM
PVR ఎ/సి - 01.30PM
PVR ఎ/సి - 10.30PM
INOX ఎ/సి - 4.30PM
INOX ఎ/సి - 11.00PM
Cinépolis ఎ/సి - 2.00PM
Cinépolis ఎ/సి - 3.30PM
ఇసిఐఎల్ - 11.15AM
ASIAN ఎ/సి - 11.00AM
ASIAN ఎ/సి - 10.50PM

రామకృష్ణ - వరంగల్ | ఉషాప్రసాద్ - నిజామాబాద్ | అలంకార్ - సూర్యాపేట | కృష్ణప్రియ - కోదాడ
కిన్నెరసాని - ఖమ్మం | మహేశ్వరి - మహబూబ్‌నగర్ | N CINEMAS 9000181796

నేడే చూడండి



సప్న 35 అబిడ్స్ - 11.30,2.30
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,6.15,9.15
ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,11.30AM**
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15
Cine Planet **సినీప్లానెట్ - కోంపల్లి 11.15AM**
ASIAN CINE SQUARE UPPAL **సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 11.00AM**

రామకృష్ణ - వరంగల్ | బాబా ఎ/సి - నారాయణ్‌పేట్ | శ్రీగణేష్ - షాద్‌నగర్
కిన్నెరసాని - ఖమ్మం | రాజారమేష్ - ఆర్మూర్ | చంద్రహాస్ 70 ఎంఎం ఎ/సి గంగావతి
రంగ ఎ/సి - వనపర్తి | శ్రీకృష్ణ ఎ/సి - సత్తుపల్లి

Releases - 9296509333 / 9989522999



2వ వారం

సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

నేడు శ్రీవారి సన్నిధిలో వరుణ యాగం

బీర్కూర్: బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువు దీరిన కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిసన్నిధిలో శనివారం వరుణ యాగం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మద్దినేని నాగేశ్వర్‌రావు తెలిపారు. ఇటి కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సతీసమేతంగా పాల్గొని యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

ఇంటర్వ్యూ

రైతు సమగ్ర సర్వే సక్రమంగా కొనసాగుతోంది



రామారావు, వీఆర్‌వో -మిర్జాపూర్

ఆంధ్రజ్యోతి: మిర్జాపూర్ గ్రామ పరిధిలో ఎన్ని చెరువులు ఉన్నాయి? వాటిలో ఎంత మేర నీటి నిలువలు ఉన్నాయి?

వీఆర్‌వో: మిర్జాపూర్‌లో పెద్ద చెరువు, నెల్లకుంట చెరువులు ఉన్నాయి. ఈ రెండు చెరువుల్లో 85శాతం మేర నీటి నిలువలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: పెద్ద చెరువు, నెల్లకుంట కింద ఎన్ని ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది? ఎంత మేర నాట్లు పడ్డాయి?

వీఆర్‌వో: పెద్ద చెరువు కింద 1282 ఎకరాలు, నెల్లకుంట కింద 30 ఎకరాలు సాగు విస్తీర్ణం ఉంది. 50శాతం మేర నాట్లు పడ్డాయి.

ఆంధ్రజ్యోతి: మిర్జాపూర్ గ్రామ పరిధిలో మొత్తం విస్తీర్ణం ఎంత?


వీఆర్‌వో: మిర్జాపూర్ శివారులో 1891 ఎకరాల భూ విస్తీర్ణం ఉంది.

ఆంధ్రజ్యోతి: రైతు సమగ్ర సర్వే ప్రక్రియ సక్రమంగా కొనసాగుతుందా?

వీఆర్‌వో: రైతు సమగ్ర సర్వే ప్రక్రియ సక్రమంగా కొనసాగుతోంది. రైతుల సర్వే నంబర్లు , పహాణీ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం.

లెన్స్ స్టోరీ

ఇలాగైతే రోగాలు రావా?



తాగునీటి పంపు వద్ద బట్టలు ఉతుకుతున్న స్థానికులు

నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఎదుట ఉన్న బోరుబావిలో గ్రామపంచాయతి సిబ్బంది సింగిల్‌ఫేజ్ మోటరును ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి స్థానికులు తాగునీటిని తీసుకవెళ్తుంటారు. ఇది ఇలా ఉండగా స్థానిక మహిళలు తాగునీటి బోరు వద్దే బట్టలను యథేచ్ఛగా ఉతుకుతున్నారు. దీని వల్ల రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. గ్రామపంచాయతి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

- బీర్కూర్

గ్రామ పంచాయతీ భవనం పూర్తయ్యేదెన్నడో?

● నిధులు లేక ముందుకు సాగని భవన నిర్మాణం ● 8 ఏళ్లుగా నత్తనడకన కొనసాగుతున్న పనులు



అసంపూర్తిగా నాచుపల్లి గ్రామపంచాయతీ భవనం

బీర్కూర్: దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అని జాతి పిత మహాత్మగాంధీ ఎప్పుడో చెప్పాడు. కానీ ఆ పల్లెలకే గుండెకాయ లాంటి గ్రామపంచాయతీలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని, కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. సంబంధిత అధికారులు కానీ, పాలకులు కానీ ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో గ్రామ పంచాయతీల పరిస్థితి అధ్వానంగా మారింది. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్ల గడుస్తున్న గ్రామాల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామపంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఇది ఇలా ఉండగా గత 8 ఏళ్ల క్రితం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కానీ పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం వలన ఇప్పటి వరకు ఆ భవనం పూర్తి కాలేదు. 8 సం.ల క్రితం రూ. 1లక్ష 32 వేల బీఆర్‌జీఎఫ్ నిధులతో ప్రారంభించారు. అనంతరం మరో విడత 1.32లక్షల బీఆర్‌జీఎఫ్ నిదులు విడుదల కావడంతో స్లాబ్ లెవల్ వరకు పనులు పూర్తి చేశారు. ఇది ఇలా ఉండగా మిగిలిన మొత్తాన్ని గ్రామపంచాయతీ నిధులను సమకూర్చి స్లాబ్‌ను కూడా నిర్మించారు. ఇక నిదుల కొరత ఉండడంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాల కోసం నిధులు కేటాయిస్తే గానీ ఈ భవనం పూర్థిస్థాయిలో నిర్మాణం అవుతుందని స్థానిక సర్పంచ్ లక్ష్మీ రవికుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించి భవనం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'అవినీతి రాయుళ్లపై చర్యలు తీసుకోవాలి'

బాన్సువాడ టౌన్: మద్నూర్ మండలంలోని ఎంఈవో కార్యాలయంలో అవినీతి రాయుళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శుక్రవారం ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎంఈవో కార్యాలయ సిబ్బంది అవినీతికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఆర్డీవో తక్షణమే అవినీతికి పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిద్దిరాములు, రాష్ట్ర అధ్యక్షుడు చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

బీర్కూర్: తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. అనంతరం సూపర్‌వైజర్ వాణి గర్భిణులకు అంగన్‌వాడీ సిబ్బందికి తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఇందులో సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

వసతి గృహ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

● ఆర్డీవో కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా



డీఏవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

బాన్సువాడ: పట్టణంలోని ఎస్టీ జూనియర్ కళాశాలల వసతి గృహవార్డెన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బాన్సువాడ పట్టణానికి చెందిన విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, టీజీవీపీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం బోజనం పెట్టడం లేదని, వసతి గృహానికి వారానికి రెండు రోజులు మాత్రమే రావడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా తాగునీటి సమస్య, కిటికిలు లేకపోవడం, మౌలిక సదుపాయల కల్పనలో వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. అనంతరం డీఏవో నారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు కోనాల గంగారెడ్డి, ఖలీల్, జానీత్, మహేష్, గంగాదర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీని విజయవంతం చేయండి'

బాన్సువాడ టౌన్: బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జి వనం గంగాధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని అర్‌అండ్‌బి అతిథి గృహంలో చలో డిల్లీకి సంభందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు చట్టసభలో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైమద్, సాయిరాం, నాగభూషణం, మారుతీ, చింటు తదితరులు పాల్గొన్నారు.

సింగూరు నీటి కోసం పోరాటం చేస్తాం

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాల్‌రాజ్

బాన్సువాడ టౌన్: సింగూరు జలాల విడుదల కోసం రైతాంగం పక్షాన నిలిచి నిజాంసాగర్‌లోకి విడుదల చేసేంత వరకు పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాసగార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. పదిహేను రోజులుగా వర్షాలు లేక రైతన్నలు అవస్థలు పడు తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం నేడు, రేపు అంటు కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే సింగూరు నీటిని నిజాం సాగర్‌లోకి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో శనివారం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో అఫ్రోజ్, చంద్రశేఖరగౌడ్, గణేశ్ పాల్గొన్నారు.

బీర్కూర్: ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఆయన కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖ విధానాలను అవలంభి స్తుందని ఆరోపించారు. ప్రతి పక్షపార్టీగా కాంగ్రెస్ ఎంతగానో పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోగు నారాయణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ అహ్మద్, నాయకులు ఆరీఫ్, నారంశ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

బాన్సువాడ టౌన్: పట్టణంలోని శ్రీనివాస గార్డెన్‌లో శనివారం బీజేపీ జిల్లా కార్యావర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, వెంకట రమనిలు, జిల్లా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు , జిల్లా కార్యవర్గసభ్యులు తదితరులు హాజరు కావాలని ఆయన కోరారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ మాత పూజలు



పిట్లంలో వరలక్ష్మీ వ్రతం పూజలు చేస్తున్న మహిళలు

పిట్లం: మండలంలోని 14 గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఘనంగా మహిళలు వరలక్ష్మీ మాత పూజలు చేశారు. లక్ష్మీమాతను పూలతో అలంకరించి, ధూపధీప, నైవేధ్యంతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఒకరికి ఒకరూ వాయనాలను ఇచ్చిపుచ్చుకున్నారు. పూజలు చేసిన మహిళలు , కుటుంబ సభ్యులకు అష్టఐశ్వర్యాలు కలిగించాలని లక్ష్మీ మాతను భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

మద్నూర్: పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే నారాయణ ప్రియ దేవి సుప్రీతా భావ సర్వదా.. అంటూ మహిళలు సాముహికంగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. శ్రవణ శుక్రవారం పురస్కరించుకకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో 101 వరలక్ష్మీ వ్రతాలను సాముహికంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో ఆలయ నిర్వాహకులు గోవింద్ సేవ, డా. రమణ పాల్గొన్నారు.

బాన్సువాడ: బాన్సువాడ డివిజన్‌లోని జుక్కల్, మద్నూర్, పిట్లం, పెద్ద కొడప్గల్, బిచ్కుంద, నిజాంసాగర్, బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాలలోని గ్రామల ప్రజలు శుక్రవారం మూల నక్షత్రం వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని అలంకరించి, దీపారాధన చేపట్టి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలతో వరలక్ష్మీ వ్రతాన్ని చేపట్టి మంగళహారతులు చేపట్టి, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. పల్లకి సేవ, పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

ముగిసిన రుద్ర హోమం..

బాన్సువాడ టౌన్: అయ్యప్ప ఆలయంలో ఈ నెల 2 నుంచి ప్రారంభం అయిన రుద్ర హోమం శుక్రవారంతో ముగిసింది. ముగింపు రోజున వేద పండితులు ఆలయ కమిటి సభ్యులు హోమ కార్యక్రమాన్ని నిర్వహించి, పూర్ణహూతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు పాండు రంగ శర్మ, పురుషోత్తమ శర్మ, శ్రీనివాస శర్మ, అయ్యప్పస్వామికి వేధ మంత్రోచ్ఛరణల మధ్య నవవిద అభిషేకాలను నిర్వహించారు.

కస్తూర్బా పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభం

మద్నూర్: గత మూడు సంవత్సరాలుగా నిర్మాణం పనులు నిలిచిపోయిన కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల పనులు ప్రారంభమయ్యాయి. గతంలో నిర్మించిన కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపి వేయడం జరిగింది. ప్రస్తుతం కస్తూర్బా పాఠశాల లెండి సిబ్బంది క్వార్టర్‌లో నడుస్తోంది. దానిలో సరైనా సౌకర్యాలు లేవు. ప్రస్తుతం భవన నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పడికైనా నిర్మాణ పనులు సక్రమంగా జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.

ఇంటర్వ్యూ

హరితహారంలో 6 లక్షల 20వేల మొక్కలు నాటాం



సుదర్శన్, ఉపాధిహామీ ఏపీవో

ఆంధ్రజ్యోతి: మండలంలో హరితహారం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎప్పటి వరకు కొనసాగించానున్నారు?

ఏపీవో: మండలంలో హరితహారం పథకాన్ని మరో వారం రోజుల్లోగా ముగించనున్నాం. ఇప్పటి వరకు 6లక్షల 20 వేల మొక్కలు నాటాం.

ఆంధ్రజ్యోతి: హరితహార పథకం ఎప్పటి నుంచి ఎప్పటి వరకు కొనసాగించారు? ఇప్పటి వరకు ఎన్ని లక్షల మొక్కలు నాటారు?

ఏపీవో: జులై 12వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు హరితహార కార్యక్రమాన్ని చేపట్టాం. ఈ కార్యక్రమం కింద 6లక్షల 20 వేల మొక్కలు నాటాం. పాఠశాల ఆవరణలో 450 మొక్కలు నాటాం.

ఆంధ్రజ్యోతి: హరితహార కార్యక్రమం కింద కూలీలకు ఎంత డబ్బులు చెల్లించారు? ఇంకా ఎమైనా చెల్లించాల్సి ఉందా?

ఏపీవో: హరితహారం పథకం కింద గుంతలు తవ్వి మొక్కలు నాటిన కూలీలకు రూ. 67లక్షల 55వేల చెల్లించడం జరిగింది. రూ. 2లక్షల ఇంకా కూలీలకు చెల్లించాల్సి ఉంది.

ఈ గుంతలు ప్రమాద ఘంటికలు



పిట్లం - అన్నాసాగర్ రహదారిపై గుంతల్లో నిలిచిన నీరు



రెండు వరుసల రహదారి నిర్మాణంలో పడిన గుంతలు

- భయాందోళనలో వాహనదారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

నిజాంసాగర్: పిట్లం - అన్నాసాగర్ రహదారిపై వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌షిందే, జిల్లా పరిషత్ చైర్మెన్ దఫేధార్ రాజులు ప్రయాణిస్తున్న ఈ రహదారి పరిస్థితి మారడం లేదు. దీంతో ఈ రహదారి ఏర్పాడిన గుంతలు ప్రమాద ఘంటికలుగా మారుతున్నాయి. అంతేకాకుండా వాహనదారులు ఈ రహదారి గుండా ప్రయాణించాలంటే భయందోళన చెందుతున్నారు. నిజాంసాగర్ మండల కేంద్రం నుండి పిట్లం ఎక్స్‌రోడ్డు వరకు ఉన్న ఈ రహదారి గత ఏడాది నుంచి రెండు వరుసల రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నా అవి నత్తనడకన కొనసాగుతుఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నర్సింగ్‌రావుపల్లి శివారులోని సైలానీ బాబా దర్గా సమీపంలో రెండు వరుసల రహదారి నిర్మాణంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పాడి వర్షపు నీరు నిలిచాయి. నీరు నిలిచిన రహదారిపైన ఉన్న గుంతలను పూడ్చివేయడం లేదంటూ స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రహదారి నుంచి వెళ్లే వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి నిర్మాణం పనులు చేపట్టే కాంట్రాక్టరు నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఈ గుంతలను పూడ్చివేయడం లేదని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రహదారికి రూ. 9కోట్ల 89లక్షల నిధులు కేటాయించిన విషయం విధితమే. ఈ రహదారి గుండా వెంట ఎల్లారెడ్డి, నాందేడ్, కామారెడ్డి, హైదరాబాద్ ప్రాంతాలకు ప్రతీ రోజు వందలాది వాహనాలతో వీఐపీ అధికారులు కూడా వెళ్తున్నా దుస్థితి మారకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

బాన్సువాడ: కమ్యూనిస్టు పార్టీలపై సీఎం కేసీఆర్ చేసిన ఆరోపణలు నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రవీందర్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఎన్నో త్యాగాలు చేసి ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న వారిపై అసత్య ఆరోపణలు చేయడం సరైందికాదన్నారు. కేరళ, త్రిపురలో ముఖ్యమంత్రి పదవిలో కమ్యూనిస్టులే ఉన్నారని అది సీఎం కేసీఆర్‌కు కనబడడం లేదా? అని మండిపడ్డారు. ఇప్పటికైనా కమ్యూనిస్టులపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఖలీల్, సాయిలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'తల్లి పాలే బిడ్డకు శ్రేష్ఠం'

పిట్లం: పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠకరమైనవని వైద్యాధికారిని సుష్మితరాయ్ అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కార్యకర్తలు సమావేశాన్ని నిర్వహించారు. పుట్టిన బిడ్డలకు తల్లిపాలు తాగించాలని వాటితోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఇందులో సూపర్‌వైజర్ శాంత, హెల్త్ సూపర్‌వైజర్ మానిక్యం, రాధ, ప్రవీణ, విజయలక్ష్మీ, బాలమణి, ఏఎన్ఎం పాల్గొన్నారు.

లెన్స్ స్టోరీ

ఇరిగేషన్ కార్యాలయం బోర్డు ఏర్పాటు చేయరా?



బోర్డు లేని కార్యాలయం ఇదే..

భారీ నీటి పారుదల శాఖ నిజాంసాగర్ సబ్ డివిజన్ కార్యాలయ బోర్డు ఏర్పాటు చేసేది ఎన్నడు అని స్థానికులు ప్రశ్నిస్తూన్నారు. ఇటీవలి కాలంలో చిన్ననీటి పారుదల కార్యాలయాన్ని భారీ నీటి పారుదల కార్యాలయంగా మార్చారు. భారీ నీటి పారుదల కార్యాలయాన్ని సూచించే బోర్డును ఏర్పాటు చేయలేకపోవడం గమనార్హం. ఇప్పటి కైనా అధికారులు స్పందించి కార్యాలయం బోర్డు ఏర్పాటు చేయలని కోరుతున్నారు.

\- నిజాంసాగర్

రూర్బన్ పథకం మండలానికి వరం: ఎమ్మెల్యే



ఎడ్గి(బి)లో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

జుక్కల్ : రూర్బన్ పథకం జుక్కల్ మండలానికి వరం లాంటిదని ఎమ్మెల్యే హన్మంత్ షిందే అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద ఎడ్గి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ, ప్రారంభోత్సవం కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రూర్బన్ పథకంలో నాలుగు మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రూ.180 కోట్లు నిధులతో మండల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రూ.4.80 లక్షలతో మినీ బస్టాండ్ పనులు కోసం నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ఎడ్గి చెరువు పునరుద్ధరణ కోసం 1 కోటి 80 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కె. సాయాగౌడ్, గ్రామ సర్పంచ్ పద్మవతి వెంకట్‌గౌడ్, ఎంపీపీ బస్వం త్ శెట్కార్, జడ్పీటీసీ మాదవ్‌రావు దేశాయి, సొసైటీ చైర్మెన్ రాజు పటేల్, జుక్కల్ సర్పంచ్ బొల్లి గంగాధర్, వీరు పటేల్, వెంకట్‌గౌడ్, గంగునాయక్ పాల్గొన్నారు.

ఆడ బిడ్డల ఆనందమే ప్రభుత్వ ధ్యేయం..

బిచ్కుద: రాష్ట్రంలోని ఆడ బిడ్డల ఆనందమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. శుక్రవారం రోజున బిచ్కుంద, పెద్దకోడప్గల్ మండలాలకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలను ఎమ్మెల్యే నాటారు. తర్వాత ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఆడపడుచులు ఆనందంగా ఉంటే వారి దీవేనతో ప్రభుత్వం సురక్షితంగా ఉంటుందన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. ఇందులో జడ్పీటీసీ సాయిరాం, ఎంపీటీసీ లలిత అశోక్‌పటేల్, మార్కెట్ కమిటి చైర్మెన్ రాంరెడ్డి, తహసీల్దార్ గోవర్దన్, పెద్ద కోడప్గల్ గ్రామ సర్పంచు మౌనికసాయిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

జుక్కల్‌లో...

జుక్కల్: జుక్కల్ మండల కేంద్రంలో తహాశీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే హన్మంత్‌షిందే ఆడపడుచులకు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాదీముబారక్ కింద 71,116 అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో 4 కిలోల రేషన్ బియ్యం ఇవ్వగా, కుటుంబంలో ఎంతమంది ఉన్నప్పటికి 20 కిలోలు మాత్రమే ఇచ్చేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ వ్యక్తికి 6కిలోల చొప్పున బియ్యం ఇస్తుందన్నారు. ఈ అభివృద్ధి పనులు కేసీఆర్ గొప్పతనంతోనే జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లి గంగాధర్, ఎంపీపీ బస్వంత్ శెట్కార్, జడ్పీటీసీ మాధవ్‌రావు దేశాయి, తహసీల్దార్ శంకరసింగ్, ఎం.ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సర్వే పనులు పరిశీలించిన ఆర్డీవో



బైపాస్ రోడ్డు సర్వే పరిశీలిస్తున్న ఆర్డీవో

మద్నూర్: మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు సర్వే పనులను బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్ పరిశీలించారు. శుక్రవారం ఆయన మద్నూర్ వచ్చిన సందర్భంగా రోడ్డు సర్వే ఎంత వరకు పూర్తయిందని సర్వేయర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల మద్నూర్ మండ లంలో బైపాస్‌రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులు ఆర్డీవోను కలిసి తమ భూములకు సరైనా ధర చెల్లించాలని కోరిన విషయం తెలిసిందే. ఆయన మండలంలోని భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు నిర్మాణంతో భూములు విలువ పెరిగి రైతులకు లాభం చేకురుతుందన్నారు. ఆయనతో పాటు సర్వేయర్ రామారావ్ పాల్గొన్నారు.

బారడి పోచమ్మ తల్లికి బోనాలు

బీర్కూర్: సల్లంగా చూడు తల్లి.. విస్తరంగా వర్షాలు కురిపించు మా తల్లి అంటూ బీర్కూర్ మండలం బరంగెడ్గి గ్రామస్థులు బారడి పోచమ్మ తల్లికి శుక్రవారం బోనాలు సమర్పించారు. ఉదయాన్నే బోనాలను ముస్తాబు చేసి అమ్మవారికి ప్రత్యేక నైవేధ్యాలను తయారు చేశారు. అనంతరం భాజాభజంత్రీల మధ్య అమ్మవారిని స్మరిస్తూ ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి బోనాలను సమర్పించారు. సంవృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు, పిల్లపాపలు అందరూ బాగుండాలని అమ్మవారిని మొక్కుకున్నన్నారు.



బోనాలు సమర్పిస్తున్న మహిళలు

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు

2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు

5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు

6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు

8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు

9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు

10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు

11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు

12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు

13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు

14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు

15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు

16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు

17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు

18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు

19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు


20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14

22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి

23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్

24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345

25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు

27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D

28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA

29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C

30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు

32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey


33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు

34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు

35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N


36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి

37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1

42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ	19) ఎ	27) సి	35) బి
2) సి	8) సి	14) బి	20) సి	28) ఎ	36) సి
3) బి	9) ఎ	15) సి	21) బి	29) సి	37) బి
4) సి	10) బి	16) బి	22) బి	30) ఎ	38) డి
5) ఎ	11) ఎ	17) ఎ	23) డి	31) బి	39) సి
6) సి	12) బి	18) సి	24) సి	32) బి	40) ఎ
			25) బి	33) సి	41) బి
			26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిటాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్:
www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

అధికార లాంఛనాలతో కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే అంత్యక్రియలు

● పాల్గొన్న మంత్రి పోచారం, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, శాసనమండలి ప్రతిపక్షనేత షబ్బీర్ అలీ



మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి అంతిమయాత్రను నిర్వహిస్తున్న దృశ్యం



నివాళి అర్పిస్తున్న మంత్రి పోచారం

కామారెడ్డి: కామారెడ్డి నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే జీడిపల్లి విఠల్‌రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం కామారెడ్డిలో అధికార లాంఛనాలతో నిర్వహించారు. విఠల్‌రెడ్డి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి జైలు శిక్షను అనుభవించారు. న్యాయవాదిగా సేవలందించారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం కమిటీ సభ్యుడిగా కొనసాగారు. కామారెడ్డిలో ఓరియంటల్ పాఠశాల ఏర్పాటుకు కృషి చేశారు. కామారెడ్డి ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన ఆయన బుధవారం ఉదయం 11:30 గంటలకు హైదారాబాద్‌లోని తన చిన్నకూమారుడి ఇంట్లో తుదిశ్వాస విడిచారు. 94 సంవత్సరాల విఠల్‌రెడ్డికి ఇద్దరు కొడుకులు, నలుగురు కూతురులు ఉన్నారు. పెద్ద కుమారుడు, కుమార్తె అమెరికాలో స్థిరపడ్డారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న పెద్దకుమారుడు, కుమార్తె కుటుంబ సభ్యులు గురువారం రాత్రి కామారెడ్డికి చేరుకున్నారు. అంత్యక్రియలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, స్థానిక మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విఠల్‌రెడ్డి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసి ఆయన అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని ఆదేశించారు. శుక్రవారం ఉదయం సిరిసిల్లా రోడ్డులోని ఆయన స్వగృహం నుంచి అంత్యక్రియలతో ఆయన పార్థివదేహాన్ని తరలించారు. ఆయన స్వంతస్థలమైన నేతాజీ నగర్‌లోని భూపుత్రమ్మ కల్యాణమండపం సమీపంలోని స్థలంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిర్మల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అడ్డగుల్ల కృష్ణమూర్తి, బి.బాలయ్య, ఎన్‌డీసీసీ చైర్మన్ ముజీబుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీజేపీ నాయకులతో పాటు న్యాయవాదులు, రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు, మాజీ డీసీసీబీ చైర్మన్ ఎడ్ల రాజారెడ్డిలు పాల్గొన్నారు.

పాల్గొన్న మంత్రి పోచారం.

విఠల్‌రెడ్డి అంత్యక్రియలు నేతాజీనగర్‌లోని భూపుత్రమ్మ కల్యాణమండపం ఆవరణలోని ఆయన స్వస్థలంలో అధికార లాంఛనాలతో నిర్వహించారు. ముందుగా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి విఠల్ రెడ్డి పార్థివ దేహంపై అధికారికంగా పుష్పగుచ్చాని సమర్పించి నివాళ్లు అర్పించారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, శాసనమండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ, కలెక్టర్ సత్యనారాయణ, జేసీ సత్తయ్య, జిల్లా ఎస్పీ శ్వేతారెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిర్మల్‌రెడ్డి, ఎన్‌డీసీసీబీ చైర్మన్ ముజీబుద్దీన్, టీఆర్‌ఎస్ నాయకులు నిట్టువేణుగోపాల్‌రావు, మాజీ సీడీసీ చైర్మన్ కారంగుల అశోక్‌రెడ్డిలు విఠల్‌రెడ్డి భౌతికాయంపై పూలగుచ్చాలను సమర్పించి నివాళ్లు అర్పించారు. పోలీసులు గౌరవ వందనం అందజేశారు. మూడు రౌండ్‌ల కాల్పులు జరిపి నివాళ్లు అర్పించారు.

విఠల్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి

మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అనంతరం విఠల్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతో పాటు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, శాసనమండలి ప్రతిపక్షనేత షబ్బీర్ అలీ వేర్వేరుగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి పోచారం మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే జీడిపల్లి విఠల్‌రెడ్డి మృతి చెందడం బాధకరమని మంచి దేశభక్తున్ని కోల్పోయామని అన్నారు. కామారెడ్డి ప్రాంతంలో విద్య రంగ అభివృద్ధికి కృషి చేసిన చరిత్ర విఠల్‌రెడ్డిది అన్నారు. కామారెడ్డి ప్రాంత అభివృద్ధి కోసం నియోజకవర్గం మొదటి ఎమ్మెల్యేగా సేవలందించి ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచారన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

❖ భక్తులతో కిటకిటలాడిన జిల్లాలోని ఆలయాలు



అమ్మవారికి ఓడి బియ్యం పోస్తున్న మహిళలు

కామారెడ్డి కల్చరల్: కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘనంగా వరలక్ష్మీ వత్రాన్ని ఆలయాల్లో మహిళలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆలయాలు రెండో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఉదయం నుంచే ఆలయాలను చేరుకుని అమ్మవారులకు ఓడి బియ్యం సమర్పించారు. ఈ వ్రతం వల్ల సకల సౌభాగ్యాలు చేకూరుతాయని మహిళలు నమ్ముతారు. అందుకోసమే శ్రావణ మాసంలో ప్రతీ శుక్రవారం ఇళ్లల్లో వరలక్ష్మీ వ్రతాలు చేసి ముత్తైదువులకు పసుపు కుంకుమలు ఇచ్చి ప్రసాదాల వితరణ చేస్తారు. శ్రావణ మాసంలో రెండో శుక్రవారం అతిపవిత్రమైనదిగా రోజు మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని ఎంతో పవిత్రతో చేసి అమ్మవారి సేవలో నిమగ్నమవుతారు. ఈ రోజు ప్రత్యేకంగా ఉపవాసాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఆ మహాలక్ష్మి క్రూపను పోందాలనుకుంటారు. దీని నిమిత్తం కొంత మంది మహిళలు ఆలయాల్లో మరి కొందరు తమ ఇళ్లలోనే పవిత్రంగా ఈ వ్రతాన్ని చేపడుతారు. ఈ వ్రతం చేయడం వల్ల సంవత్సరమంతా తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉంటాయరి మహిళలు పూజలు నిర్వహిస్తారు. వరలక్ష్మీ వ్రతం రోజున తొలత గ్రంధి పూజను చేసుకోని వ్రతాన్ని ప్రారంభిస్తారు. ఈ పూజ క్రమంలో ఇత్తడి వస్తువులను, రంగవల్లి పీఠలను మరియు ఇత్తడి చెంబు కొబ్బరి కాయతో ఎర్ర వస్త్రం కలిపి కలశాన్ని తయారు చేసి గణపతి, కలశ పూజ నిర్వహించి సర్వలోకులతో పూజింపబడే వరలక్ష్మీ దేవీ యంత్రం అమ్మవారి పూజను నిర్వహించి మహా హారతిని సమర్పించి అమ్మవారికి గందాభిషేకాలు, కుంకూమార్చనలు, పూలాభిషేకాలు నిర్వహించి పూజ అనంతరం అమ్మవారికి ఇష్టమైన తీపి పదార్థాలతో చేసిన నైవేధ్యాన్ని సమర్పించి వరలక్ష్మీ వ్రతానికి వచ్చినటు వంటి భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు.

సాయిబాబా మందిరంలో..

పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని శ్రీ షిర్డి సాయిబాబా మందిరం, హౌసింగ్ బోర్డులోని శారదదేవీ ఆలయం, ఇల్చిపూర్‌లోని సరస్వతీ ఆలయంలో మహిళలు ఘనంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సాయిబాబా మందిరంలో ఉదయం 6 గంటల నుంచే పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం అమ్మవారికి పవిత్ర జలంతో అభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించి మహా హారతిని అమ్మవారికి సమర్పించారు. అనంతరం సంతోషిమాతకి లక్షపూలాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వందల సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకుడు ప్రకాశ్ పంతులు ఆలయానికి వచ్చిన 400ల మంది భక్తులతో వ్రతాన్ని చేయించారు.

కుల వృత్తులను ఆదుకుంటాం

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం

బాన్సువాడ: రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులపై ఆధారపడిన వారిని ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో 40 మంది గొల్లకుర్మలకు 20 గొర్రెలు , 1 పొటేలు చొప్పున గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కుల వృత్తులపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకునేందు ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో చాకలి, మంగళి కులస్థులకు లక్ష రూపాయాల రుణంతో ఉపాధిని కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 7 లక్షల 20 వేల మంది గొల్ల కుర్మలు ఉన్నారని తొలి విడతగా 3లక్షల 60 వేల మందికి 20 గొర్రెలు 1 పొటేలు చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, వైస్ ఎంపీపీ జిన్న రఘు, ఏఎంసీ చైర్మెన్ నార్ల సురేష్, మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, ఆర్డీవో రాజేశ్వర్, నాయకులు దుద్దాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పోచారం

లోక కల్యాణం కోసమే యాగాలు..

లోక కల్యాణార్థమే యాగాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న మహా రుద్రాభిషేకం సందర్భంగా మంత్రి పోచారం పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతీ ఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని అప్పడే మనిషి జీవితానికి సార్ధకత లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా బాన్సువాడ పట్టణంలో ఎక్కడ చూసినా పూజలు, భక్తుల ప్రత్యేక నామస్మరణలే కనిపిస్తున్నాయని బాన్సువాడ పట్టణం ఎంతో పుణ్యం చేసుకుంటుందన్నారు. మహా రుద్రాభిషేకాన్ని ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించడం ఎంతో శ్రేయస్కరమన్నారు. అనంతరం అయ్యప్ప సేవా సమితి వారు మంత్రి పోచారాన్ని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వాములు బెజుగం శంకర్‌స్వామి, గురువినయ్‌కుమార్‌స్వామి, అధ్యక్షుడు ర్యాల విఠల్‌రెడ్డి, ధనగారి కృష్ణారెడ్డి, నర్సన్నచారి, ముదిరెడ్డి విఠల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ నార్ల సురేష్, మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, నాయకులు దుద్దాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.